ఈనాటి
# తెలుగోడు
PRGI-NO-APTEL/25/A2739
EENAATI TELUGODU... Telugu Daily
https://www.eenaatitelugodu.com

సంపుటి-1 | సంచిక - 93 | గురువారం 01 జనవరి 2026 | పేజీలు - 10 | వెల - రూ.. 5

Published From - Vijayawada, Anantapur, Sri Satyasai, Kurnool, Nandyala, Kadapa, Annamayya, Srikakulam, Nellore, chittoor, Tirupati

పాఠకులకు, ప్రకటనకర్తలకు, పాత్రికేయులకు
మా శ్రేయోభిలాషులకు, మా అభిమానులకు
2026 నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు
నేటి సంచికతో పాటు నూతన ఆంగ్ల సంవత్సరం 2026
క్యాలెండర్‌ను అందుకోండి.... ఇట్లు.. యాజమాన్యం



## కేంద్రాన్ని మెప్పించడంలో సూపర్ సక్సెస్

- కేంద్రం వద్ద పరపతిని పెంచుకున్న సిఎం చంద్రబాబు..
- కేంద్ర సహకారంతో ఏపీకి పలు ప్రాజెక్టుల సాధన..
- సకాలంలో కేంద్రం నుంచి అందాల్సిన నిధుల సాధన..
- 2025 సూపర్ సక్సెస్‌దిశగా ఏపీ ప్రభుత్వం..

**అమరావతి (తెలుగోడు), డిసెంబర్ 31 :**

2024 ఎన్నికల్లో కూటమిగా ఏర్పడి భారీ విజయాన్ని అందుకున్న చంద్రబాబు 2025లో దాన్ని పతాక స్థాయికి తీసుకెళ్లడంలో సూపర్ సక్సెస్ అయ్యారు. ముఖ్యంగా కేంద్రం వద్ద తమ పరపతిని బాగా పెంచుకున్నారు. రాష్ట్రానికి కేంద్ర ప్రాజెక్టులు తీసుకురావడం, పదవులు తీసుకోవడం, గూగుల్ డేఆట సెంటర్ వంటి సంస్థల్ని ఏర్పాటు చేయించుకోవడం వంటి పరిణామాలు కేంద్రంలో చంద్రబాబు పరపతికి నిదర్శనంగా నిలిచాయి. ఈ నేపథ్యంలో చంద్రబాబు ప్రభుత్వం ఈఏడాది సాధించిన విజయాలను పరిశీలిస్తే రాష్ట్రంలో కూటమి సర్కార్, కేంద్రంలో ఎన్డీయే సర్కార్ కలసి పనిచేస్తే ఎలా వుంటుందో 2025 ఏడాదిలో అందరికీ తెలిసొచ్చేలా చేశారు. చంద్రబాబు, నారాలోకేష్ అత్యంత సమన్వయం పెంచుకోవడమే కాకుండా గతంలో పోలిస్తే అపాయింట్‌మెంట్లు తీసుకునే విషయంలోనూ తమ పరపతిని చాటుకున్నారు. దీంతో వరుసగా చంద్రబాబు ఢిల్లీ పర్యనలు చేయడం, కేంద్రమంత్రుల్ని కలవడం, రాష్ట్రానికి కావాల్సిన మౌలిక సదుపాయాలు, ఐటీ ప్రాజెక్టులు సాధించుకోవడం గమనార్హం. అదేవిధంగా రాజకీయంగా కూడా ఇరు ప్రభుత్వాలు పటిష్టంగా వుండటం వీరికి కలిసొచ్చిందనే చెప్పుకోవచ్చు. రాష్ట్రంలో ప్రస్తుతం కూటమి సర్కార్ కీలకంగా భావిస్తున్న అమరావతి రాజధానితో పాటు విశాకలో గూగుల్ డేటా సెంటర్, ఇతర ఐటీ ప్రాజెక్టులకు కేంద్రం సహకారం లభించింది. దీంతో అమరావతి రాజాధానికి వరల్డ్‌బ్యాంక్, ఆసియా అభివృద్ధిబ్యాంక్, హడ్కో నిధుల రాక ప్రారంభమైంది. ఈనిధులతో అమరావతిలో మిగతా 2లో

## నిరసనలతో రగులుతున్న రాయచోటి

### జిల్లాకోసం శ్రీకాంత్‌రెడ్డి పదవిని త్యాగం చేస్తే పదవికోసం రాంప్రసాద్‌రెడ్డి జిల్లాను త్యాగం చేశాడని వైసీపీ శ్రేణుల విమర్శలు



**రాయచోటి (తెలుగోడు), డిసెంబర్ 31 :**

అన్నమయ్య జిల్లాను మూడుముక్కలు చేయడంపై రాయచోటిలో పెద్దఎత్తున నిరసనలు వెల్లువెత్తుతున్నాయి. హేతుబద్దత లేకుండా జిల్లా కేంద్రాన్ని తరలించడాన్ని వెనక్కు తీసుకోవాలని వైసీపీ నేతులు, ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. రాయచోటిని మదనపల్లెలో కలపడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ రాయచోటి వాసులు మండిపడుతున్నారు. వైసీపీ రాష్ట్ర కార్యదర్శి గడికోట శ్రీకాంత్‌రెడ్డి ఆధ్వర&ంఅయలో బుధవారం భారీ ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా రాయచోటి జిల్లా కేంద్రాన్ని తరలించరాదంటూ నినాదాలు చేశారు. స్థానిక ప్రజల అభిప్రాయాలు తీసుకోకుండా ఎలా మారుస్తారని స్థానికులు ప్రశ్నించారు. ఇదే సమయంలో రాష్ట్ర కేబినెట్ ఈ నిర్ణయాన్ని వెనక్కిత తీసుకోవాలని డిమాండ్ చేవారు. రాయచోటిలో జిల్లా కేంద్రం కోసం ఎన్ని పోరాటాలకైనా సిద్ధమంటూ గడికోట శ్రీకాంత్‌రెడి తెలిపారు. ప్రభుత్వ నిర్ణయం మారకపోతే ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. కాగా జిల్లాను నిలబెట్టకపోతే మీసం తీసేస్తానంటూ మంత్రి (మిగతా 2లో)

## మున్సిపాలిటీల గ్రేడ్‌ల పెంపు

- రాష్ట్రంలో 3 మున్సిపాలిటీల గ్రేడ్‌లను పెంచుతూ ఉత్తర్వులు జారీ..
- మున్సిపాలిటీ ఆదాయ, వ్యయాలను పరిగణనలోకి తీసుకుని హోదా పెంపు..
- జాబితాలో కదిరి,తణుకు, కొవ్వూరు..
- హోదాల పెంపు నేటి నుంచే అమల్లోకి తెస్తున్నట్లు ప్రభుత్వ ఉత్తర్వులు ..




**అమరావతి (తెలుగోడు), డిసెంబర్ 31 :**

రాష్ట్రంలో 3 మున్సిపాల్టీల గ్రేడ్ పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. శ్రీసత్యసాయి జిల్లాలోని కదిరి మున్సిపాలిటీ హోదా పెంచుతూ ఉత్తర్వులు ఇచ్చింది. స్పెషల్ గ్రేడ్‌లో ఉన్న కదిరి మున్సిపాలిటీ హోదాను సెలక్షన్ గ్రేడ్‌కు పెంచారు. గడచిన రెండేళ్లలో మున్సిపాలిటీ ఆదాయ, వ్యయాలను పరిగణనలోకి తీసుకుని హోదా పెంచారు. గ్రేడ్-1లో ఉన్న పశ్చిమ గోదావరి జిల్లా తణుకు మున్సిపాలిటీ హోదాను సెలక్షన్ గ్రేడ్ కు పెంచుతూ ఆదేశాలు జారీ చేసింది. 2022 నుంచి మున్సిపాలిటీ ఆదాయ, వ్యయాలు సంతృప్తికరంగా ఉండటంతో హోదా పెంచాలని (మిగతా 2లో)

## భారత జట్టు బిజీ షెడ్యూల్


- 2026లో భారత పురుషుల క్రికెట్ జట్టు బిజీబిజీ..
- భారత్ ఆతిథ్యమిచ్చే టీ20 ప్రపంచకప్‌లో డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి..
- 2026లో జరిగే టెస్ట్ సిరీస్‌లు భారత జట్టుకు పెద్ద పరీక్ష..
- చాంపియన్స్ ట్రోఫీ విజయంతో పాటు, టీ20లో నెంబర్ 1 జట్టుగా భారత్..



**న్యూ ఢిల్లీ (తెలుగోడు), డిసెంబర్ 31 :**

భారత పురుషుల క్రికెట్ జట్టు షెడ్యూల్ 2026లో చాలా బిజీగా ఉండబోతోంది. వచ్చే ఏడాది క్యాలెండర్‌లో ప్రతిష్టాత్మక టోర్నీలు ఆడనున్న టీమ్?ఇండియాకు కీలకం కానుంది. ఒకవైపు, భారత్ ఆతిథ్యమిచ్చే టీ20 ప్రపంచకప్‌లో డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగనుంది. మరోవైపు, ఈ ఏడాది టెస్ట్ క్రికెట్‌లో కోల్పోయిన ప్రాభవాన్ని తిరిగి సంపాదించుకోవడం ఇప్పుడు భారత జట్టు ముందున్న అతిపెద్ద సవాల్ మారింది. ముఖ్యంగా సొంతగడ్డపై దక్షిణాఫ్రికా చేతిలో ఎదురైన పరాజయం భారత టెస్ట్ చరిత్రలోనే ఘోరమైన ఓటమిగా నిలిచిపోయింది. ఈ నేపథ్యంలో (మిగతా 2లో)

## కాశ్మీర్‌లో మంచుదుప్పటి



**న్యూ ఢిల్లీ (తెలుగోడు), డిసెంబర్ 31 :**

జమ్ముకశ్మీర్ లోని కశ్మీర్ లోయ లో మంచు దుప్పటి పరుచుకుంది. కశ్మీర్ వ్యాలీలోని ప్రసిద్ధ టూరిస్ట్ స్పాట్ అయిన సోనామార్గ్‌లో తెల్లటి దూది వెదజల్లినట్టుగా మంచు పరుచుకున్నది. దాంతో కశ్మీర్ వ్యాలీ పరిసరాలన్నీ అందంగా, ఆహ్లాదకరంగా, అద్భుతంగా కనిపిస్తున్నాయి. ఆ సుందర దృశ్యాలను టూరిస్టులకు కనువిందు చేస్తున్నాయి. కశ్మీర్ వ్యాలీలో పగటి ఉష్ణోగ్రతలు పడిపోవడంతో గత కొన్ని రోజుల నుంచి మంచు విపరీతంగా కురుస్తున్నది. సన్నని దూది పింజాల్లా రాలుతున్న మంచును యాత్రికులు తెగ ఎంజాయ్ చేస్తున్నారు. కశ్మీర్ వ్యాలీ పరిసరాలన్నీ తెల్లని మంచు పరుచుకోవడంతో అక్కడి వాతావరణం ఆహ్లాదకరంగా మారింది. ఆ మంచు దృశ్యాలను సోషల్ మీడియాలో పలువురు పర్యాటకులు పంచుకున్నారు.

## ఆలయాల్లో అపచారాలకు పాల్పడితే కఠినమైన చర్యలే

### ఆలయాల్లో అపచారాలపై మంత్రి మీడియా సమావేశం



**నెల్లూరు (తెలుగోడు), డిసెంబర్ 31 :**

ఆలయాల్లో తప్పులు,అపచారాలు జరిగితే ఉపేక్షించబోమని, ఎంతటివారైనా కఠిన చర్యలు తీసుకుంటామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రాంనారాయణ రెడ్డి హెచ్చరించారు. ద్రాక్షారామం, సింహాచలం, నంద్యాల ఘటనలపై ఆత్మకూరులో ఆయన మీడియాతో మాట్లాడారు. ఘటనలపై వెంటనే స్పందించి తగిన చర్యలు చేపట్టామని, పూర్తి స్థాయిలో విచారించి చర్యలు తీసుకున్నామని వెల్లడించారు. సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పటిష్ఠ చర్యలు (మిగతా 2లో)

## ల్యాండ్ పూలింగ్‌తో ఆందోళన

- అమరావతి రైతన్నలను పట్టించుకోవడం లేదన్న విమర్శలు..
- గతంలో జరిగిన పొరపాట్లు మళ్లీ పునరావృతం కాకుండా చర్యలు..
- భూములిచ్చేవారి దరఖాస్తులు స్వీకరించడం కోసం డిప్యూటీ కలెక్టర్ల నియామకం..
- ఇప్పటికే అన్ని గ్రామాల్లో కార్యాలయ భవనాలను గుర్తింపు..
- ఒక స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్, తహశీల్దార్, డిప్యూటీ ఉండేలా ఏర్పాట్లు



**అమరావతి (తెలుగోడు), డిసెంబర్ 31 :**

అమరావతి రైతుల ఆందోళనలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్న విమర్శలు వస్తున్నాయి. త్రిసభ్య కమిటీ తరచూ సమావేశం అవుతున్నా వారి సమస్యలను పెద్దగా పట్టించుకోవడం లేదు. రైతులకు ఇవ్వాల్సిన ప్లాలట్లను, నష్టపరిహారం విషయంలో మాటలతో సరిపెడు తున్నారన్న ఆరోపణలు వస్తున్నాయి. పాత వ్యవహారాలనే పక్కన పెట్టి కొత్తగా మళ్లీ పూలింగ్ చేపట్టే పనిలో చంద్రబాబు ప్రభుత్వం ఉంది. ఈ క్రమంలో రాజధాని అమరావతిలో రెండోదశ ల్యాండ్ పూలింగు కోసం ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. ఇప్పటికే అన్ని గ్రామాల్లో కార్యాలయ భవనాలను గుర్తించింది. గతంలో అనుభవం ఉన్న తొమ్మిది మంది కంప్యూటర్ ఆపరేటర్లను కూడా అన్ని గ్రామాలకూ కేటాయించింది. ఏడు గ్రామాల్లో తొమ్మిది యూనిట్లను ఏర్పాటు చేయనున్నట్లు తెలిసింది. మూడో తేదీన నోటిఫికేషన్ ఇస్తే వెంటనే భూములిచ్చేవారి నుంచి దరఖాస్తులు స్వీకరించడం కోసం (మిగతా 2లో)

## 2025కి శుభం లాభాల్లో సూచీ



**న్యూ ఢిల్లీ (తెలుగోడు), డిసెంబర్ 31 :**

గత నాలుగు సెషన్లుగా నష్టాలతోనే పయనం సాగించిన దేశీయ సూచీలు బుధవారం మాత్రం లాభాల జోరు అందుకుని 2025 సంవత్సరానికి శుభం పలికాయి. ముఖ్యంగా స్టీల్ స్టాక్స్ భారీ లాభాలను అందుకోవడం సూచీలకు కలిసొచ్చింది. అలాగే క్రూడాయిల్ ధరలు కాస్త తగ్గుముఖం పట్టడం, కనిష్టాల వద్ద మదుపర్లు కొనుగోళ్లకు మొగ్గు చూపడం, అంతర్జాతీయంగా సానుకూల సంకేతాలు మార్కెట్లను ముందుకు నడిపాయి. దీంతో సెన్సెక్స్, నిఫ్టీ భారీ లాభాలతో రోజును ముగించాయి గత సెషన్ ముగింపు (84, 675)తో పోల్చుకుంటే (మిగతా 2లో)

# ల్యాండ్ పూలింగ్‌తో ఆందోళన

(మొదటి పేజి (తరువాయి)

డిప్యూటీ కలెక్టర్లను నియమిస్తున్నారు. ఇప్పటికే నియామక ప్రక్రియ పూర్తయినా ఒకటీ అరా అభ్యంతరాలున్న నేపథ్యంలో వాటిని పరిశీలిస్తున్నట్లు తెలిసింది. దీనిపై ముఖ్యమంత్రి కార్యాలయం కూడా మంగళవారం తగు సూచనలు చేసినట్లు సమాచారం. నోటిఫికేషన్ ఇచ్చిన వెంటనే తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సిబ్బంది కార్యకలాపాలు వంటి అంశాలపై సూచనలిచ్చారు. ప్రతి కార్యాలయంలో ఒక స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్, తహశీల్దార్, డిప్యూటీ తహశీల్దార్, సర్వేయర్, కంప్యూటర్ ఆపరేటర్ ఉండేలా ఏర్పాట్లు చేస్తున్నారు. దీనికి సంబంధించిన ఫర్నీచర్‌ను కూడా మంగళవారం గ్రామాల్లో యూనిట్ కార్యాలయాలకు తరలించారు. నోటిఫికేషన్ అనంతరం దరఖాస్తులు తీసుకోవడం, వాటిని పాత రికార్డులతో సరిపోల్చడం వంటి పనులు నిర్వహించ నున్నారు. ప్రతి దరఖాస్తుకూ సంబంధించిన సర్వే నెంబర్లను జిఐఎస్ మ్యాపులో ఉన్న సర్వే నెంబర్లు, ఫీల్డ్ సర్వే నెంబర్లు సరిపోల్చనున్నారు. వాటన్నిటినీ నిర్ధారించాల్సిన బాధ్యతను అధికారులు నిర్వహించాల్సి ఉంటుంది. ముఖ్యంగా ల్యాండ్ పూలింగులో వచ్చిన అప్లికేషన్లలో ఉన్న విస్తీర్ణం, అడంగల్‌లో ఉన్న విస్తీర్ణం ఒకటా కాదా అనేది ధ్రువీకరించిన అనంతరం 9.22 ప్రకటన చేయనున్నారు. గతంలో అన్నీ పూర్తయిన తరువాత సర్వే చేయడంతో కొంత ఇబ్బందులొచ్చాయి. ఈసారి ముందుగానే సర్వే కూడా పూర్తి చేయాలని అనుకున్నట్లు తెలిసింది. దీనిపై ఇంతకుముందు చేసిన అనుభవం ఉండటంతో ఈసారి ఎటువంటి ఇబ్బందులూ రాకుండా ఉండేలా చూస్తున్నారు. దరఖాస్తులు తీసుకున్న తరువాత వాటిని సర్వేచేసి ఎప్పటికప్పుడు నివేదికలు తయారు చేయనున్నారు. 9.3 దరఖాస్తులు, 9.14 అగ్రిమెంటు ఫారాలను తీసుకోవాలని నిర్ణయించారు. 9.3 తీసుకునే సమయంలో అందరికీ రసీదులు ఇవ్వాలా లేక 9.14 చేసుకున్న తరువాత ఇవ్వాలా అనే అంశంపైనా చర్చ జరిగినట్లు తెలిసింది. వీటితోపాటు పూలింగుకు భూములిచ్చిన రైతుల బ్యాంకు అకౌంట్లు.. ఆధార్ లింకు అంశాలను తనిఖీ చేయాలని నిర్ణయించారు. గతంలో జరిగిన పొరపాట్లు వల్ల చాలా వరకూ పదేపదే తనిఖీలు చేయాల్సి వచ్చిందని, ప్రస్తుతం జరగబోయే పూలింగులో ఇటువంటి ఇబ్బందులేవీ తలెత్తకుండా చూసుకోవాల్సిన బాధ్యతను ఎస్‌డిసిలకు అప్పగించారు. రెండోదశ పూలింగులో పెదపరిమి రెవెన్యూలో రెండు, వడ్డమాను, వైకుంఠపురం, హరిశ్చంద్రాపురం, పెదమద్దూరు, చావపాడు, యంద్రాయి, కర్లపూడి-లేమ్లలెలో మొత్తం తొమ్మిది యూనిట్లు ఏర్పాటు చేయనున్నారు. అయితే ప్రభుత్వం చెప్పినట్లుగా క్షేత్రస్థాయిలో జరగడం లేదన్న ఆరోపణలను మంత్రి నారాయణ పట్టించుకోవడం లేదు. కేంద్రమంత్రి పెమ్మసాని కూడా రైతుల ప్లాట్ల సమస్యలను పట్టించుకోవాలని కోరుతున్నారు.

# మున్సిపాలిటీల గ్రేడ్‌ల పెంపు




(మొదటి పేజి (తరువాయి)

నిర్ణయించి నోటిఫికేషన్ జారీ చేసింది. తూర్పు గోదావరి జిల్లా కొవ్వూరు మున్సిపాలిటీ హోదా గ్రేడ్ 3 నుంచి గ్రేడ్-1కు పెంచుతూ ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ మున్సిపాలిటీకి 2021 నుంచి వచ్చిన ఆదాయాన్ని పరిగణనలోకి తీసుకుని హోదా పెంపు నిర్ణయం తీసుకున్నారు. హోదాల పెంపు ఇవాల్టి నుంచే అమల్లోకి వస్తుందని ఉత్తర్వుల్లో ప్రభుత్వం తెలిపింది. ఈ మేరకు పురపాలక పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్.సురేశ్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు.


# భారత జట్టు బిజీ షెడ్యూల్




(మొదటి పేజి (తరువాయి)

2026లో జరిగే టెస్ట్ సిరీస్‌లు భారత జట్టుకు పరీక్షగా మారనున్నాయి. అఫ్గానిస్థాన్, శ్రీలంక, న్యూజిలాండ్ పర్యటనల్లో టెస్టులు ఆడనుంది. ఈ క్రమంలో భారత్ తిరిగి ప్రపంచ టెస్ట్ క్రికెట్‌లో తన స్థానం నిలబెట్టుకోగలదా? వైట్‌బాల్ క్రికెట్‌లో 2025లో భారత్ ఆధిపత్యం చలాయించింది. చాంపియన్స్ ట్రోఫీ విజయంతో పాటు, టీ20లో నెంబర్ 1 జట్టుగా భారత్ నిలిచింది. నూతన సంవత్సర ఆరంభంలోనే న్యూజిలాండ్‌తో భారత్ వన్డేలు, టీ20 సిరీస్‌లను ఆడనుంది. ఈ పర్యటనలో మొత్తం 3 వన్డేలు, 5 టీ20లు జరుగుతాయి. భారత్, శ్రీలంక సంయుక్త ఆతిథ్యమిస్తున్న టీ20 ప్రపంచకప్ ఫిబ్రవరి 7 నుంచి మార్చి 8 వరకు జరుగుతుంది. గ్రూప్-ఏలో ఉన్న భారత్ తన లీగ్ మ్యాచ్‌లను కింది తేదీల్లో ఆడనుంది.వచ్చే ఏడాది టీమ్?ఇండియా దాదాపు 5 టెస్టులు, 18 వన్డేలు, 20 పైగా టీ20లు (ఆసియా క్రీడలు, వరల్డ్ కప్‌తో కలిపి) ఆడనుంది. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ జనవరి

# పర్యాటకంగా అగ్రస్థానం



అమరావతి (తెలుగోడు) డిసెంబర్ 31 :

2026లో ఆంధ్రప్రదేశ్ పర్యాటకుల గమ్యస్థానంగా మారుతుందని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేశ్ ఆశాభావం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నాయకత్వంలో కూటమి ప్రభుత్వం పేదల అభ్యున్నతే లక్ష్యంగా ముందుకు సాగుతోందన్నారు. పర్యాటకంగా అభివృద్ధి చేయడం ద్వారా వచ్చే ఏడు ఎపిని అగ్రస్థానంలో నిలుపుతామని అన్నారు. ఈసందర్భంగా మంత్రి ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రంలో కళలు, సంస్కృతికి పెద్దపీట వేస్తున్నామని.. వాటికి పునరుజ్జీవం వస్తుందని తెలిపారు. సినిమాటోగ్రఫీలో వినూత్న ఆవిష్కరణలకు నాంది పలికామని, సామాన్యులకు సినిమాను చేరువ చేసేందుకు రాష్ట్రంలో చలనచిత్ర పరిశ్రమ అభివృద్ధికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. 2026లో మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి పనులను ప్రజలకు చేరవేసేందుకు ప్రజలందరి దీవెనలు, ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకున్నారు. ప్రతి పేదవాడి ఇంటా సుఖసంతోషాల వెలుగులు నిండాలని, ఆంధప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి పథంలో ప్రపంచానికే ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రజలందరికీ మంత్రి కందుల దుర్గేష్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# కోర్టుకు ఐబొమ్మ రవి కస్టడీ రిపోర్టు

## డాలర్ల రూపంలో మూవీ ప్రింట్లకు చెల్లింపులు

అమరావతి (తెలుగోడు) డిసెంబర్ 31 :

ఐబొమ్మ రవి కస్టడీ రిపోర్టును పోలీసులు బుధవారం కోర్టుకు సమర్పించారు. అందులో కీలక అంశాలు వెలుగులోకి వచ్చాయి. రెండు రకాలుగా సినిమా ప్రింట్‌ను రవి కొనుగోలు చేశారు. నార్మల్ ప్రింట్‌కు 100 డాలర్లు, హెచ్‌డీ ప్రింట్‌కు 200 డాలర్లు చెల్లించాడు. అతడికి సంబంధించిన ఏడు ఖాతాలను పోలీసులు గుర్తించారు. వాటిలో రూ.13.40 కోట్ల నగదు ఉన్నట్లు పోలీసులు కనుగొన్నారు. బెట్టింగ్ యాడ్‌ల ద్వారా రూ.1.78 కోట్లు కూడబెట్టినట్లు గుర్తించారు. ఇక ఐబొమ్మ రవి సోదరి చంద్రికకు రూ. 90 లక్షల నగదు పంపినట్లు పోలీసులు అతడి ద్వారా తెలుసుకున్నారు. అయితే ఈ నగదు లావాదేవీలన్నీ ఐబొమ్మ రవి డాలర్ల రూపంలోనే చేసినట్లు గుర్తించారు. ఇక రాకేష్ అనే వ్యక్తి ద్వారా ట్రేడ్ మార్క్ లైసెన్స్, బెట్టింగ్, పైరసీ ద్వారా వచ్చిన నగదుతో రవి జల్సాలు చేసినట్లు పోలీసులు కనుగొన్నారు. హైదరాబాద్ కూకట్‌పల్లిలోనే రవి ఆఫీస్ నడిపినట్లు కస్టడీ రిపోర్టులో పోలీసులు స్పష్టం చేశారు. దాదాపు 12 రోజుల కస్టడీ అనంతరం మంగళవారం అతడిని జైలుకు పోలీసులు తరలించారు. ఈ కస్టడీలో ఐ బొమ్మ రవి కీలక అంశాలు వెల్లడించారు. వాటిని తమ కస్టడీ రిపోర్టులో పొందుపరిచిన అంశాలను కోర్టుకు పోలీసులు అందజేశారు. ఈ మొత్తంలో దాదాపు రూ. 10 కోట్లు విలాసవంతంగా గడపడానికి ఖర్చు చేశాడు. హై÷ పబ్‌లు, ÷వ్ స్టార్ హోటళ్లలోనే బస చేయడం ద్వారా లగ్జరీ లైఫ్ ఎంజాయి చేసినట్లు పోలీసుల విచారణలో వెల్లడించారు. ప్రస్తుతం రవి అకౌంట్‌లో రూ. 3 కోట్ల నగదును పోలీసులు ఫ్రీజ్ చేసిన సంగతి తెలిసిందే.

### చంద్రబాబుపై నమోదైన

# కేసుల వివరాలు ఇవ్వండి

## హైకోర్టులో ఎమ్మార్పీయస్ నేత పిటీషన్

అమరావతి (తెలుగోడు) డిసెంబర్ 31 :



ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడిపై నమోదైన కేసుల రికార్డులకు సంబంధించి తీర్పు ప్రతులను ఇవ్వాలంటూ ఏసీబీ ప్రత్యేక కోర్టును ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు సువర్ణ రాజు ఇటీవల ఆశ్రయించారు. వీటిని ఇచ్చేందుకు సదరు కోర్టు నిరాకరించింది. ఏసీబీ ప్రత్యేక కోర్టు నిర్ణయాన్ని సవాల్ చేస్తూ ఏపీ హైకోర్టులో సువర్ణరాజు పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై బుధవారం హైకోర్టులో విచారణ జరిగింది. ఈ కేసుకు సంబంధించిన వివరాలు సమర్పించాలంటూ ఏపీ సీఐడీని కోర్టు ఆదేశించింది. అనంతరం ఈ కేసు విచారణను వారం రోజులకు వాయిదా వేస్తూ నిర్ణయం తీసుకుంది.గత వైసీపీ ప్రభుత్వం.. నాటి ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడిపై స్కిల్ డెవలప్‌మెంట్, ÷బైర్ నెట్ కేసులు నమోదు చేసింది. ÷బైర్ నెట్ కేసును విజయవాడ ఏసీబీ కోర్టు ఇటవల కొట్టివేసింది. స్కిల్ డెవలప్‌మెంట్ కేసును సైతం సీఐడీ మిస్టేక్ ఆఫ్ ఫ్యాక్ట్ అంటూ నోటీసు జారీ చేసింది. దాంతో ఈ కేసుల మూసివేతకు సంబంధించిన కోర్టు రికార్డులు, తీర్పు ప్రతులను తనకు అందించాలంటూ ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మండవ సువర్ణరాజు ఏసీబీ కోర్టులో పిటిషన్ వేశారు. ఆయన పిటిషన్‌ను ఏసీబీ ప్రత్యేక కోర్టు తిరస్కరించింది. దాంతో ఆయన ఏపీ హైకోర్టును ఆశ్రయించారు.

### ఇంటింటికీ వెళ్లి

# పెన్షన్లు పంచిన అచ్చన్న



శ్రీకాకుళం (తెలుగోడు) డిసెంబర్ 31 :

శ్రీకాకుళం జిల్లా కోటబొమ్మాళిలో మంత్రి అచ్చెన్నాయుడు ఇంటింటికీ వెళ్లి ఎన్టీఆర్ సామాజిక భరోసా పింఛన్లను పంపిణీ చేశారు. అనంతరం అవ్వాతాతల బాగోగులు అడిగి తెలుసుకున్నారు. నందిగాం మండలం దీనబంధుపురంలో గత వైకాపా ప్రభుత్వం తొమ్మిది మంది లబ్దిదారులకు అన్యాయంగా నిలిపివేసిన పింఛన్లను కోర్టు ఆదేశాల మేరకు తొలగించిన రోజు నుంచి ఇప్పటివరకు వారికి ఇవ్వాల్సిన మొత్తాన్ని లెక్కగట్టి రూ. 18 లక్షలు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. దేశంలో ఎక్కడా లేనివిధంగా రూ.50 వేల కోట్లకు పైగా పింఛన్ల పంపిణీకే ఖర్చు పెట్టామన్నారు. పేదలకు పింఛన్ల పంపిణీ అత్యంత సంతృప్తినిచ్చే కార్యక్రమమని పేర్కొన్నారు.

### తెలంగాణ రైతన్నలకు

# తీరని యూరియా కష్టాలు



కరీంనగర్ (తెలుగోడు) డిసెంబర్ 31 :

యూరియా కోసం రైతులు నరకయాతన పడుతున్నారు. ఎముకలు కొరికే చలిలోనే అవస్థలు పడుతూ రైతు వేదికల వద్ద పడిగాపులు కాస్తున్నారు. వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి గ్రామంలో రైతు వేదిక వద్ద రాత్రి నుంచే ఎరువుల కోసం బారులు తీరారు. ఖమ్మం జిల్లా కొణిజర్ల మండల కేంద్రంలోని గ్రోమోర్ రైతు సేవా కేంద్రం వద్ద తెల్లవారుజాము 3 గంటల నుంచే రైతులు క్యూలైన్లలో నిలబడ్డారు. చలికి దుప్పట్లు కప్పుకొని, స్వెటర్లు వేసుకుని టోకెన్ల కోసం రాత్రంతా ఉప్పరపల్లి రైతు వేదిక వద్ద జాగరణ చేశారు. వర్షాకాలంలో ఇబ్బందులు పడ్డా యాసంగి పంటకైనా సరిపడా యూరియా అందుతుందని ఆశతో మక్క, వరి పంటలు వేశామని, అయినప్పటికీ తిప్పలు తప్పడంలేదని ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. రాష్ట్రంలో యూరియా కొరత లేదని.. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రకటించినా, క్షేత్రస్థాయిలో మాత్రం పరిస్థితులు భిన్నంగా ఉన్నాయి. కేసీఆర్ పాలనలో నిరంతరం నిల్వ చేసే బఫర్ స్టాక్ 3.50 లక్షల మెట్రిక్ టన్నుల నుంచి 4 లక్షల మెట్రిక్ టన్నుల వరకు ఉండేది. కానీ యూరియా సరఫరా చేయలేని కాంగ్రెస్ ప్రభుత్వం చావు తెలివితేటలను ప్రదర్శించింది. యూరియా నిల్వలను బస్తాల లెక్కలో 47,68,000 బస్తాలు ఉన్నట్లు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రచారం చేస్తున్నది. అంటే అంతా కలిపి 2.15 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే అవుతుంది. ఈ లెక్కన రాష్ట్రంలో 12,700 గ్రామాలకు గానూ ఒక్కో గ్రామానికి అందుబాటులో ఉన్నది 376 యూరియా బస్తాలు మాత్రమే. ఇంతలా యూరియా కొరత ఉండటం కారణంగా రైతులు చలికి వణుకుతూ రైతు వేదికలు, సహకర సంఘాల వద్ద పడిగాపులు కాయాల్సిన దుస్థితి వచ్చింది.

# లాభాల్లో సూచీలు

(మొదటి పేజి (తరువాయి)

బుధవారం ఉదయం 100 పాయిట్లకు పైగా లాభంతో మొదలైన సెన్సెక్స్ రోజంతా అదే జోష్‌ను కొనసాగించింది. మధ్యాహ్నం తర్వాత ఆ లాభాలు మరింత పెరిగాయి. ఒక దశలో సెన్సెక్స్ 750 పాయింట్లకు పైగా లాభపడి 85, 437 వద్ద ఇంట్రాడే గరిష్టానికి చేరుకుంది. చివరకు సెన్సెక్స్ 545 పాయింట్ల లాభంతో 85, 220 వద్ద రోజును ముగించింది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే కదలాడింది. చివరకు 190 పాయింట్ల లాభంతో 26, 129 వద్ద స్థిరపడింది ÷నెక్స్‌లో హిందుస్థాన్ పెట్రో, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, సెయిల్, బీపీసీఎల్, ఎల్ అండ్ టీ ÷నాన్స్ మొదలైన షేర్లు లాభాలు ఆర్జించాయి. వోడాఫోన్ ఐడియా, హిందుస్థాన్ జింక్, పీబీ ఫిన్‌టెక్, టీసీఎస్, కెఫిన్ టెక్నాలజీస్ మొదలైన షేర్లు నష్టాలను మూటగట్టుకున్నాయి. బ్యాంక్ నిఫ్టీ 410 పాయింట్లు లాభపడింది. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 570 పాయింట్లు ఎగబాకింది. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ 89.87గా ఉంది.

# కఠినమైన చర్యలే

(మొదటి పేజి (తరువాయి)

చేపట్టాలని ఇప్పటికే అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. కోనసీమ జిల్లాలోని ద్రాక్షారామం భీమేశ్వర ఆలయం వెలుపుల శివలింగాన్ని ధ్వంసం చేసిన వ్యక్తిని సీసీ కెమెరాల ఆధారంగా పోలీసులు గుర్తించి అరెస్ట్ చేశారు. ఆలయ సిబ్బందిపై కక్షతో అర్ధరాత్రి వేళ నిందితుడు ఈ దుశ్చర్యకు పాల్పడినట్లు తేలింది. దేవాదాయ శాఖ అధికారులు వెంటనే ఆలయంలో నూతన శివలింగాన్ని ప్రతిష్ఠించి పూజా కార్యక్రమాలు చేపట్టారు. నంద్యాలలో శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో వెండి వస్తువుల స్థానంలో నకిలీ వస్తువులు పెట్టిన విషయమై కర్నూలు దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్‌ను విచారణాధికారిగా నియమించాం. వెండి ఆభరణాలు తిరిగి స్వామివారికి చేరే వరకు తప్పు చేసినవారిని వదిలిపెట్టమని హెచ్చరించారు. సింహాచలం అప్పన్న ప్రసాదంలో పురుగు రావడాన్ని గుర్తించి తెలిపిన భక్తుడితో దురుసుగా ప్రవర్తించిన ఆలయ ప్రసాదం కౌంటర్ ఉద్యోగిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఈవోను ఆదేశించామని అన్నారు. ఇప్పటికే ఎఫ్‌ఐఆర్‌ను నమోదు అయింది. ఆలయాల పరిరక్షణ, సామాన్య భక్తుల భద్రత కూటమి ప్రభుత్వం ప్రధాన లక్ష్యం. గతంలో ఎన్నడూ లేని విధంగా ముక్కోటి ఏకాదశి రోజున దేవాలయాలకు భక్తులు భారీగా తరలి వచ్చారని అని మంత్రి తెలిపారు.

# రగులుతున్న రాయచోటి

(మొదటి పేజి (తరువాయి)

రాంప్రసాద్‌రెడ్డి గతంలో తొడగొట్టి మరీ చెప్పిన మాటలు ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతున్నాయి. రాయచోటిలో ఆయన తీరుపై అసంతృప్తి వ్యక్తమవుతోంది. తాగాజా రాయచోటిని మదనపల్లిలోకి కలపడం పట్ల కేబినెట్‌లో సంతకం చేసిన మంత్రి రాంప్రసాద్‌రెడ్డి బైటికి వచ్చి కంటతడి పెట్టి డ్రామాలడారని రాయచోటి ప్రజలు ఆరోపించారు. నాడు గడికోట శ్రీకాంత్‌రెడి& మంత్రి పదవిని తృణప్రాయంగా వదులుకుని రాయచోటిని జిల్లా కేంద్రంగా తీసుకువస్తే దాన్ని అలాగే నిలబెడతానని మీసం మెలేసిన రాంప్రసాద్‌రెడ్డి ఇప్పుడు ఏం సమాధానం చెప్తారంటూ ప్రత్యర్థులు ప్రశ్నించారు. శ్రీకాంత్‌రెడ్డి పదవీత్యాగంతో జిల్లాను తెస్తే రాంప్రసాద్‌రెడ్డి మంత్రి పదవికోసం జిల్లాను ముక్కలు చేశాడంటూ వైసీపీ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

# సూపర్ సక్సెస్

(మొదటి పేజి (తరువాయి)

పనులుకూడా పరుగులు పెడుతున్నాయి. విశాకలో గూగుల్ డేటా సెంటర్ రాకతో మరిన్ని డేటా సెంటర్లు, ఐటీ సంస్థలు, శాస్వత కార్యాలయాలు ఏర్పాటు అవుతున్నాయి. విశాకలో పెట్టుబడుల సదస్సులో వచ్చిన ప్రాజెక్టుల ప్రతిపాదనలు కార్యరూపం దాల్చడానికి ఇవే కారణమయ్యాయి. మరోవైపు రాష్ట్రంలో చేబడుతున్న అనేక సంక్షేమ పథకాలు, కేంద్ర ప్రాయోజిత పథకాలకు కేంద్రం నుంచి రావాల్సిన నిధుల్ని ఆలస్యం చేయకుండా ఎప్పటికప్పుడు తెచ్చుకోవడంలోనూ చంద్రబాబు ప్రభుత్వం సక్సెస్ అయ్యింది. రైల్లే ప్రాజెక్టులు, పెండింగ్‌లో వున్న ఆర్వోబీలు, ఆర్ యూబీలు , వందేభారత్ ల విస్తరణ వంటి ఎన్నో నిర్ణయాలు ఈ ఏడాదిలో కార్యరూపం దాల్చాయి. కొత్త ఏడాదిలోనూ ఇలాంటి సహకారం కేంద్రం నుంచి లభిస్తే రాష్ట్టానికి మరింత ప్రయోజనం చేకూరే అవకాశం ఉంది. మరోవైను రాష్ట్ర తరపున ఇప్పటికే కేంద్రంలో రెండ్డు మంత్రి పదవులు పుచ్చుకున్న టీడిపి మాజీ ఎంపీ కనకమేడల రవీంద్రను తాజాగా అదనపు సొలిసిటర్ జనరల్‌గా నియమింపజేసుకోవడంలోనూ సక్సెస్ కావడం విశేషం.

### కొత్త సంవత్సరంలో

# కేబినెట్ భేటీ

## జనవరి 8న మంత్రివర్గ సమావేశం

## కీలక అంశాలపై చర్చ జరిగే అవకాశం



అమరావతి (తెలుగోడు) డిసెంబర్ 31 :

కొత్త సంవత్సరంలో ఏపీ మంత్రి మండలి సమావేశం జనవరి 8న జరుగనుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన ఉదయం 10:30 గంటలకు సమావేశం జరుగనుంది. ఈ సమావేశంలో చర్చించాల్సిన అంశాలకు సంబంధించి ఆయా శాఖలు తమ ప్రతిపాదనలను జనవరి 6వ తేదీ సాయంత్రం 4:00 గంటలలోపు సమర్పించాలని మెమో జారీ చేశారు. నిర్ణీత గడువులోగా ప్రతిపాదనలు అందజేయాలని అధికారులకు సూచించారు. కేబినెట్ సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉండటంతో, శాఖల నుంచి వచ్చే ప్రతిపాదనలపై ప్రభుత్వం దృష్టి సారించినట్లు తెలుస్తోంది. గత సమావేశాల్లో అమలు చేసిన పథకాలపై సమీక్ష, భవిష్యత్ పెట్టుబడుల ప్రణాళికలు, ప్రధాన సదుపాయాల అభివృద్ధి, విద్యా, రోడ్లు, రవాణా, పెట్టుబడుల ప్రోత్సాహం వంటి అంశాలపై ఈ సమావేశంలో చర్చించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. విభాగాల ప్రతిపాదనల ఆధారంగా కేబినెట్ సమావేశంలో ముఖ్య నిర్ణయాలు తీసుకునే ఛాన్స్ ఉన్నట్లు సమాచారం. కొత్త ప్రాజెక్టుల అనుమతులు, కీలక పదవుల నియామకాలు తదితర అంశాలపై సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.



విజయవాడలో అవార్డు అందుకుంటున్న గేట్స్ కళాశాల ప్లేస్మెంట్ ఆఫీసర్ తన్వీర్

## బ్రిడ్జ్ 2025 సదస్సులో గేట్స్ కళాశాలకు గౌరవ పురస్కారం

**గుత్తి (తెలుగోడు), డిసెంబర్ 31:**
బ్రిడ్జ్ 2025 సదస్సులో గేట్స్ కళాశాలకు గౌరవ పురస్కారం లభించింది. ఐసిటి అకాడమీతో కలిసి సియెంట్ ఎంట్రప్రెన్యూర్షిప్ డెవలప్మెంట్ ప్రోగ్రాం , ఐబీఎం స్కిల్స్‌బిల్డ్ సహకారంతో శిక్షణ కార్యక్రమాలను బిటెక్ , పాలిటెక్నిక్ విద్యార్థులకు విజయవంతంగా నిర్వహించారు. విజయవాడలో బుధవారం జరిగిన బ్రిడ్జ్ 2025 సదస్సులో గేట్స్ ఇంజనీరింగ్ కాలేజిప్లేస్మెంట్ ఆఫీసర్ తన్వీర్‌కు అభినందన పత్రాన్ని ఐ సి టి అకాడమీ సీఈఓ శ్రీకాంత్, జిఎన్టియు కాకినాడ వైస్ ఛాన్‌లర్ ప్రసాద్ అందజేశారు. దీంతో బుధవారం కళాశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో కరస్పాండెంట్ శ్రీమతి వి.కె. పద్మావతమ్మ, ప్రిన్సిపాల్ డా. నమ్రతా మాట్లాడుతూ నైపుణ్య ఆధారిత శిక్షణ అందించడం, పరిశ్రమ - విద్యాసంస్థల మధ్య సహకారాన్ని బలోపేతం చేయడంలో బృందం చేసిన కృషిని ప్రశంసించారు.

## అనధికారికంగా పైప్ లైన్లు వేస్తే చర్యలు

*ఈ ఓ ఆర్ డి చంద్రమౌళి*

**కనేకల్ (తెలుగోడు), డిసెంబర్ 31:**
మండల పరిధిలోని బ్రహ్మసముద్రం గ్రామంలో అనుమతులు లేకుండా విచ్చలవిడిగా పైప్ లైన్ వేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఈ ఓ ఆర్ డి చంద్రమౌళి గ్రామస్తులను హెచ్చరించారు.గ్రామ సచివాలయ పంచాయతీ అధికారుల అనుమతి తీసుకోకుండా అక్రమ పైప్ లైన్లు వేసుకోవడం చట్టరీత్యా నేరం అన్నారు. అనుమతులు లేకుండా ఇష్ట అరాజ్యంగా పైప్ లైన్ లో వేసుకుంటున్నారని సోమవారం ఈనాటి తెలుగోడు పత్రికలో ప్రచురించిన వార్తకు స్పందించిన అధికారులు బుధవారం బ్రహ్మసముద్రం గ్రామం చేరుకుని పైపులైన్లు వేసే వారిని హెచ్చరించారు. ఎవరి ఇష్టానుసారం వారు ఇళ్ళ ముందు తవ్వడం చేయడం ద్వారా ఒకరికొకరు గొడవలు పడి పరిస్థితులు చేయి దాటే వరకు వెళ్తాయి. తదుపరి సమస్య అధికారులు తీర్చకపోతే అనేక సమస్యలు అక్కడ వెళ్ళు వెత్తే పరిస్థితి ఉంటుంది తక్షణమే ఆ సమస్యను పరిష్కరించాలని, గొడవలు జరిగిన సందర్భాలు ఉన్నాయన్నారు.

అధికారులు సంరక్షణలోనే పైపులైన్లు వేసుకోవాలన్నారు. అధికారుల ద్వారా మీకు కావాల్సిన పైపులైన్ సంబంధించి వివరాలు తెలుసుకొని ఎస్టిమేషన్ వేసుకొని గ్రామంలో ఉన్నటువంటి అన్ని ఇంటి వారు సమావేశమై అందరూ మద్దతుతో ఏ సమస్య రాకుండా పనులు నిర్వహించే విధంగా ముందుకు వెళ్లాలని అక్కడ స్థానిక ప్రజలకు సూచించారు. ఇష్టం వచ్చినట్లు పనులు చేసుకుంటాం , ఏ అధికార అవసరం లేదు అంటే వారిపై చట్ట పరిధిలో చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు ప్రజలు పాల్గొన్నారు.



బ్రహ్మసముద్రం గ్రామ ప్రజలను హెచ్చరిస్తున్న ఈఓఆర్డి చంద్రమౌళి

## స్వాతంత్ర్య సమరయోధుడు ముతుకూరు గౌడప్ప యాదవ్ వర్ధంతి

**తాడిపత్రి (తెలుగోడు) డిసెంబర్ 31:**



కర్నూలు జిల్లా దేవనకొండ మండలం తెర్నేకల్లు గ్రామంలో బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడి ఉరికొయ్యను ముద్దాడిన స్వాతంత్ర్య సమరయోధుడు ముతుకూరు గౌడప్ప యాదవ్‌కు రాయలసీమ యునైటెడ్ ఫోర్స్ తరపున ఘన నివాళులు అర్పించారు. రాయలసీమ యునైటెడ్ ఫోర్స్ రాష్ట్ర అధ్యక్షుడు తిప్పిరెడ్డి నాగార్జున రెడ్డి మాట్లాడుతూ భారతదేశంలో బ్రిటిష్ వారిపై మ్నెట్టమ్నెదట సారిగా కర్నూల్ జిల్లా తెర్నెకల్ గ్రామాన్ని ఏకం చేసి బ్రిటిష్ వారిపై వ్యతిరేకంగా రైతులతో కలిసి వీరోచితమైన పోరాటం చేసిన మన రాయలసీమ రైతు బిడ్డ, మన భరత మాత ముద్దు బిడ్డ అయిన ముతుకూరు గౌడప్ప యాదవ్ వర్ధంతి సందరరేగా జనం మాట సత్యన్న పిలుపు మేరకు తెర్నెకల్ పాఠశాలలలో ముతుకూరు గౌడప్ప జ్ఞాపకార్థము విద్యార్థులకు టి ఎన్ ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఉచిత నోట్ పుస్తకాలు అందించామన్నారు.
భారతదేశ చరిత్రలో మ్నెట్టమ్నెదటి స్వతంత్ర సంగ్రామం 1857 గా దేశంలో గుర్తించారని, కానీ మన దక్షిణాదిన అంతకు ముందుతరం బ్రిటిష్ వారిపై యుద్ధము చేసి వీరమరణం పొందిన దేశములో తగిన గుర్తింపు లేదన్నారు. ముఖ్యంగా ముతుకూరు గౌడప్ప యాదవ్, గులామ్ రసూల్ ఖాన్, ఉయ్యాలవాడ నరసింహ రెడ్డి, తెంపరి హంపన్న లాంటి మన రాయలసీమ ప్రాంతంలో పుట్టిన భారత మాత ముద్దు బిడ్డల ప్రాణత్యాగాలను ఇప్పటికీ కూడా గుర్తించక పోవడం మన దురదృష్టకరమని, దక్షిణాదిలోని మన తెలుగు వారి అనైక్యతకు కారణమని తెలిపారు.

## వింత విలీనం!

**రాయలసీమకు కావాల్సింది గుక్కెడునీళ్లు, బుక్కెడు బువ్వ!**

అన్నమయ్య జిల్లాలో అన్నమయ్య లేదు. పోలవరం జిల్లాలో పోలవరం లేదు. ఇది రాజకీయ విభజన కాక మరి ఏమిటి. రాష్ట్రంలో ప్రజా సమస్యలను పక్కనపెట్టి తమ రాజకీయ అవసరాల కోసం రాష్ట్రాన్ని 28 జిల్లాలకు పెంచి, మగాళ్ళమని చెప్పుకోవడం ఏమిటి. ఒకవైపు విచ్చలవిడిగా అప్పులు, అన్ని వ్యవస్థలను ప్రైవేటుకు అప్పగించి భ్రష్టు పట్టించడం, విద్య, వైద్యాన్ని గాలికి వదిలేసి ప్రజల ప్రాణాలను గాలిలో దీపం లాగా చేయడం. రోడ్డుమీద తిరిగితే తోలు తీయడం,



ఎన్నికల వాగ్దానాలను అటకెక్కించడం, వీటికి తోడు కొత్త జిల్లాల ఏర్పాటు పేరుతో ప్రాంతాల మధ్య భావోద్వేగాలను రెచ్చగొట్టి, తమకు అనుకూలంగా మలుచుకోవడం తప్ప ప్రజలకు ఒరిగేది ఏమీ లేదు.
ప్రభుత్వం మారితే ప్రాంతాలు,జిల్లాలు మారుతాయని ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పలేదే, జిల్లాలను పెంచినంత మాత్రాన ప్రజల తలరాతలు మారడం లేదే. అత్యంత వెనుకబడిన రాయలసీమ ప్రజలకు కావాల్సింది ప్రాంతాలు,జిల్లాల మార్పులు కాదు, గుక్కెడు నీళ్లు,బుక్కెడు బువ్వ.

అభివృద్ధి అంతా అమరావతికి చేర్చి,జిల్లాలను వేరుచేయడం ఈ ప్రాంతాన్ని మరింత వెనుకబాటుతనానికి గురి చేయడమే. అత్యంత కరువు పీడిత ప్రాంతాలైన రాయచోటి, రాజంపేట,పీలేరు, పుంగనూరు,మదనపల్లి ప్రాంతాలకు గత వైసిపి ప్రభుత్వం తలపెట్టి,1500 కోట్ల రూపాయలు ఖర్చు చేసిన గాలేరు-నగరి,హంద్రీ-నీవా అనుసంధానం కార్యక్రమాన్ని ముందుకు తీసుకుపోవడం ద్వారా ఆ ప్రాంతం సస్యశ్యామలం అవుతుందే కానీ ప్రత్యేక జిల్లాలు ఏర్పాటు చేస్తే ఒరిగేది ఏమీ లేదు.

పరిపాలనా సౌలభ్యం పేరుతో,ఆశాస్త్రీయంగా నియోజకవర్గాలను, మండలాలను,రెవిన్యూ డివిజన్లను ఒక జిల్లాలో నుండి మరో జిల్లాలోకి మార్చడం ప్రజల దృష్టిని మళ్లించడానికే.

**- కె.వి రమణ, రాష్ట్ర అధ్యక్షులు,**
**వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి వేదిక, అనంతపురం.**

## నేడు గాంధీ విగ్రహం వద్ద జేసీపిఆర్ నిరాహార దీక్ష

### సలహాలిస్తా.. ప్రజలు సలహాలిస్తే స్వీకరిస్తా.. మునిసిపల్ ఛైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి..

**తాడిపత్రి (తెలుగోడు), డిసెంబర్ 31:**
మాజీ ఎమ్మెల్యే, మునిసిపల్ ఛైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి ఎప్పుడు ఏం చేసినా సంచలనంగా ఉంటుందని చెప్పవచ్చు. నూతన సంవత్సరం ప్రారంభ రోజున స్థానిక గాంధీ విగ్రహం వద్ద ఒక్కరోజు నిరాహార దీక్ష చేపడుతున్నానని, తాడిపత్రి సెంటర్‌లో కూర్చుని తాడిపత్రి అభివృద్ధి కోసం ప్రజలకు తాను సలహాలిస్తానని, అలాగే ప్రజలు సలహాలిస్తే స్వీకరిస్తానని మున్సిపల్ ఛైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. తన నివాసంలో బుధవారం విలేఖరుల సమావేశంలో జేసీ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ తన అభిప్రాయాలను ప్రజలకు వివరిస్తానని, తనపై ప్రజల అభిప్రాయాన్ని తెలుసుకుంటానన్నారు. 2026లో తాడిపత్రి పట్టణాన్ని మరింత అభివృద్ధి చేసేందుకే ఈ ప్రయత్నమని తెలిపారు. తాడిపత్రిని నందనవనం చేయాలంటే ప్రజల సహకారం లేనిదే అభివృద్ధి సాధ్యం కాదన్నారు. ప్రజల బాగోగుల కోసమే తాను నిరాహార దీక్ష చేస్తున్నానని తెలిపారు. ప్రజలందరికి ఒక్క విషయం చెప్పదల్చుకున్నానని, ఎందుకంటే చాలా మందికి తనమీద ఒక విధమైన అభిప్రాయం ఉందని, అది బయటికి చెప్పాలనే తాను గాంధీ సర్కిల్ నందు దీక్షకు కూర్చొని తన మనోవేదనను వెల్లడిస్తానని, తాను ఎందుకు ఇలాగ బిహేవ్ చేస్తున్నానో, తాను కరెక్టా, కాదాయని చెప్పాలన్నారు. తాను కరెక్ట్ కాదని చెప్తే తనను తాను మార్చుకునేందుకు ప్రయత్నిస్తానన్నారు. తన ఉద్దేశం అభివృద్ధి ఒక్కటేనని తెలిపారు. తాడిపత్రి పట్టణం, తాడిపత్రి నియోజకవర్గం తమకు పెద్ద ఇల్లుయని, జేసీఫ్యామిలీ ఇక్కడ ఇలా ఉండటానికి కారణం మీ



సహకారంతోనే అన్నారు. మరోసారి 2026లో తాడిపత్రిని బ్రహ్మాండంగా అభివృద్ధి చేయాలనే కోరిక ఉందన్నారు. తాడిపత్రి అభివృద్ధి కోసం తప్ప ఇందులో ఎలాంటి రాజకీయం లేదని జేసీ ప్రభాకర్ రెడ్డి స్పష్టం చేశారు.

## హిందూ దేవాలయాలపై ఎందుకింత వివక్ష

### పరిరక్షించవలసిన ప్రభుత్వమే దళారులకు అప్పగిస్తే ఎలా,, విశ్వహిందూ పరిషత్ నాయకులు..

**అనంతపురం కల్చరల్ (తెలుగోడు), డిసెంబర్ 31:**
హిందూ దేవాలయాలను పరిరక్షిస్తూ, అన్యాక్రాంతం కాకుండా కాపాడాల్సిన ప్రభుత్వం దళారులకు భూస్వాములకు అప్పగిస్తే హిందూ దేవాలయాల పరిరక్షణ చేసేది ఎవరు, కంచే చేను మేసినట్లుగా ఉందని అని విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు తాళంకి వెంకట రత్నమయ్య, కార్యదర్శి విశ్వనాథ్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింహాచలంలో శ్రీ నరసింహ స్వామి భూములు, విశాఖపట్నంలోని మధురవాడ, మల్కాపురం, గాజువాక, విజయవాడలోని పలు ప్రాంతాల్లో విలువైన భూములను స్వలాభం కోసం దళారులకు అప్పజెప్పడం న్యాయమా అని ప్రశ్నించారు. దేవుడి మాన్యాలను అమ్మవద్దని శాసనసభచ దేవాదాయ శాఖ 1987లో జీవో విడుదల చేసిందన్నారు. అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు రాష్ట్ర హైకోర్టు వివిధ హైకోర్టులు దేవుళ్ల భూములపై ఎన్నో చట్టాలు తెచ్చినా అవన్నీ నిర్లక్ష్యం చేస్తూ ప్రభుత్వం ప్రస్తుతం చేస్తున్న విధి విధానాలు హిందువుల మనోభావాలను దెబ్బతీసేలా ఉన్నాయన్నారు. ఇతర మతాలైన వక్స్ బోర్డ్, చర్చిలు క్రిస్టియన్స్‌కు సంబంధించిన భూములను పరిరక్షిస్తున్న ప్రభుత్వం హిందూ దేవాలయలపై ఎందుకు ఇంత వివక్షత



డిఆర్ఓ మలోలకు వినతి పత్రం ఇస్తున్న విహెచ్‌పి సభ్యులు

చూపుతోందన్నారు. దాదాపు పదివేల ఎకరాల భూములను అన్యాక్రాంతం చేసి గృహాలు చర్చిలు, మసీదులు కట్టారని అన్నారు. దేవాదాయ భూముల అన్యాక్రాంతానికి ప్రభుత్వం రూపకల్పన చేసిన విధివిధానాలను వెంటనే ఉపసంహరించుకోవాలన్నారు. లేనిపక్షంలో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేస్తామని తెలిపారు. భూముల అన్యాక్రాంతం విషయంపై బుధవారం డిఆర్ఓ మలోలకు వినతి పత్రాన్ని అందజేశామన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి చర్యలు తీసుకోకపోతే ఉద్యమం తీవ్ర రూపం దాలుస్తుందన్నారు. కార్యక్రమంలో విహెచ్‌పి ఉపాధ్యక్షులు కోనేటి రమణబాబు, నాయకులు సోమశేఖర్, కిషోర్ నాయుడు, హరి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఒక్కరోజు ముందే పెన్షన్ పంపిణీ

### కూటమి ప్రభుత్వానికి పెన్షనర్ల ధన్యవాదాలు

**కనేకల్ (తెలుగోడు), డిసెంబర్ 31:**
ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పెన్షనర్లకు ప్రతినెల ఒకటో తారీకున అందించే వృద్ధుల, వితంతుల, వికలాంగుల పెన్షన్ లు ఒకరోజు ముందే 31 తారీకు అందించడంతో వృద్ధుల కళ్ళల్లో ఆనందం వెలివేరిసింది. జనవరి ఒకటో తారీకు రానిముందే మాకు నూతన సంవత్సర శుభాకాంక్షలు క్రింద పెన్షన్ అందించిన కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుకుంటున్నామని పెన్షనర్లు అక్కమ్మ,రజియాబి, మల్లికార్జున, నబి రసూల్, చిక్కన్న తదితరులు తెలిపారు. మండల పరిధిలోని 18 గ్రామపంచాయతీలు కూటమి నాయకులు పెన్షన్ పంపిణీ చేశారు. ముఖ్యంగా మండల పరిధి లోని ఎర్రగుంట గ్రామంలో టిడిపి మండల కన్వీనర్ వన్నా రెడ్డి, ఉప్పర సగర సంఘం వెలోరీ డెవలప్మెంట్ డైరెక్టర్ ఆనంద్ రాజ్, టిడిపి పార్లమెంటరీ ఉపాధ్యక్షుడు కలేకుర్తి లాలప్ప, చిక్కనేశ్వర స్వామి చెరువు



వృద్ధులకు పెన్షన్ పంపిణీ చేస్తున్న పార్లమెంటరీ ఉపాధ్యక్షుడు కలేకుర్తి లాలెప్ప



వృద్ధురాలికి పెన్షన్ పంపిణీ చేస్తున్న చెరువు సంఘం అధ్యక్షుడు బిటి రమేష్

అధ్యక్షుడు బిటి రమేష్, మార్కెట్ యార్డ్ అడ్వైజర్ చాద్ బాషా లు పెన్షన్ లు పంపిణీ చేపట్టారు. జనవరి ఒక రోజు ముందు కేక్ కట్ చేసి వృద్ధులకు వికలాంగులకు వితంతులకు పెన్షన్ లు అందించడం గర్వంగా ఉందని అన్నారు. రాష్ట్రానికి ఎన్నో ఆర్థిక సమస్యలు ఉన్నప్పటికీ ఇచ్చిన మాట కోసం చంద్రబాబు నాయుడు ఈ పథకాన్ని దిగ్విజయంగా అమలు చేస్తున్నారన్నారు. ఏ నాయకుడు ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు చేస్తున్నారు ప్రజలు గుర్తించాలన్నారు. ఒక పెన్షన్ పథకంలోనే కాక ఎన్నికల ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలు సూపర్ గా హిట్ అయి ప్రజలు చాలా సంతోషంగా ఆనందంగా ఉన్నారన్నారు. గతంలో భయపడుతూ ప్రజలు జీవనం చేశారని ఇప్పుడు స్వేచ్ఛా జీవితాన్ని అనుభవిస్తున్నారని 2026 సంవత్సరం నుండి మరిన్ని అదుతేమైన కార్యక్రమాలు కూటమి ప్రభుత్వం చేపట్టి ప్రజలకు మరింత చేరు అవ్వడానికి ప్రయత్నిస్తామన్నారు. 18 ఏళ్ల కాలం నుండి ప్రభుత్వం ఏ విధంగా పరిపాలన కొనసాగిస్తుందో ప్రజలు గమనిస్తున్నారని గత ప్రభుత్వానికి ఈ ప్రభుత్వానికి తేడా ఇప్పటికే ప్రజలు అర్థం చేసుకున్నారన్నారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చెప్పినట్లు రాబోవు రోజుల్లో వైఎస్ఆర్సిపి పార్టీని ఇచ్చిన హామీలు నెరవేర్చి మరోసారి ఆ పార్టీ రాకుండా భూస్థాపితం చేశామన్నారు.

## కొట్టాలపల్లిలో వైద్య సేవలు

### వైద్యాధికారి దేవరాజన్..


**యాడికి (తెలుగోడు), డిసెంబర్ 31 :**
జిల్లా మలేరియా అధికారి ఓబుల్ ఆదేశాలు ప్రకారం రాయల చెరువు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో వేములపాడు సచివాలయం కొట్టాలపల్లి గ్రామంలో రాయల చెరువు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ దేవరాజన్ ఆధ్వర్యంలో వైద్యసేవలు అందించారు. తాడిపత్రి మలేరియా సబ్ యూనిట్ ఆఫీస్ శ్రీనివాసులు ప్రజలకు వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత గురించి వివరించారు. డ్రైడే ఫ్రైడే గురించి వివరిస్తూ ప్రతి శుక్రవారం గ్రామంలో డ్రై డే ఫ్రైడే తప్పక పాటించాలన్నారు. డాక్టర్ దేవరాజు ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. బీపీ, షుగర్ ఉన్న వారికి మాత్రలు పంపిణీ చేశారు. గ్రామంలో ఎవరికైనా జ్వరం ఎక్కువగా వస్తే రాయలచెరువు ప్రాథమిక ఆరోగ్య కేంద్రలో రక్త పరీక్షలు చేయించుకోవాలన్నారు. తాడిపత్రి మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాసులు అంగన్వాడి



కొట్టాలపల్లిలో ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్న వైద్యాధికారి దేవరాజన్

స్కూల్ పిల్లల మధ్యాహ్నం భోజనం పరిశీలించారు. పిల్లల ఆరోగ్య పరిస్థితి గురించి అంగన్వాడీ టీచర్ సురేఖని అడిగి తెలుసుకున్నారు. పిల్లలను బాగా చూసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మేల్ సూపర్వైజర్ షబ్బీర్ అహ్మద్, ఎంఎల్‌హెచ్‌పి కవిత, ఆశ కార్యకర్త సువర్ణ పాల్గొన్నారు.





కొట్టాలపల్లి అంగన్వాడి కేంద్రంలో భోజనాన్ని పరిశీలిస్తున్న మలేరియా సబ్ యూనిట్ అధికారి శ్రీనివాసులు
పిల్లల ఆరోగ్యం గురించి టీచర్లను అడిగి తెలుసుకుంటున్న మలేరియా సబ్ యూనిట్ అధికారి శ్రీనివాసులు



రూరల్ సీఐ శివగంగాధర రెడ్డికి ప్రశంసాపత్రాన్ని అందజేస్తున్న జిల్లా ఎస్పీ జగదీష్

## రూరల్ సీఐ శివ గంగాధర్ రెడ్డిని ప్రశంసించిన ఎస్పీ జగదీష్

**తాడిపత్రి (తెలుగోడు), డిసెంబర్ 31:**
తాడిపత్రి రూరల్ సీఐ శివగంగాధర్ రెడ్డిని జిల్లా ఎస్పీ జగదీష్ బుధవారం ప్రశంసించారు. అనంతపురం జిల్లా వ్యాప్తంగా ఇతర పోలీస్ స్టేషన్‌లతో పోలిస్తే తాడిపత్రి రూరల్ పోలీస్ స్టేషన్‌లో లోక్ అదాలత్ కేసులు అత్యధికంగా పూర్తి చేసినందుకు రూరల్ సీఐ శివ గంగాధర్ రెడ్డికి జిల్లా ఎస్పీ జగదీష్ ప్రశంసాపత్రాలు అందజేశారు.



కేక్ కట్ చేస్తున్న శిష్య బృందం

## ఘనంగా హుసేని చిష్టి ఉల్ ఖాదిరి జన్మదిన వేడుకలు

**అనంతపురం కల్చరల్ (తెలుగోడు), డిసెంబర్ 31:**
ప్రఖ్యాతి గాంచిన కడప అమీన్‌పీర్ దర్గా (పెద్ద దర్గా) 10వ పీఠాధిపతి హజరత్ అమీనుల్లా మొహమ్మద్ మహమ్మదుల్ హుసేని చిష్టి ఉల్ ఖాదిరి జన్మదిన వేడుకలు నగరంలో ఘనంగా నిర్వహించారు. ఆయన శిష్య బృందం అన్నప్రసాదాన్ని అందించారు. ప్రతి ఏటా ఆయన జన్మదినాన్ని పురస్కరించుకొని పెద్ద ఎత్తున సామాజిక కార్యక్రమాలను శిష్య బృందం నిర్వహించడం ఆనవాయితీగా మారింది. ఈ సందర్భంగా 500 మందికి అన్న ప్రసాదాన్ని అందించారు. కార్యక్రమంలో అల్లాబకష్, బాబాజీ, దిందేశ, హిందాద్, చాంద్ వలి, షఫీ ఇబ్రహీం. తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థినులకు విద్యాసామగ్రి అందిస్తున్న దృశ్యం

## విద్యార్థులు సహనం, ఓర్పు, కలిగి ఉండాలి

**అనంతపురం రూరల్ (తెలుగోడు), డిసెంబర్ 31:**
విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలంటే ప్రతి ఒక్కరు సహనం, ఓర్పు కలిగి ఉండాలని నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్, పుట్టినిల్లు ఆశ్రమం చైర్ పర్సన్ శ్రీమతి డాక్టర్ .ఎస్ .నిర్మలమురళి తెలిపారు. అనంతపురం నగరంలోని అరవిందనగర్‌లో ఉన్న బీసీ బాలికల వసతి గృహం విద్యార్థినిలకు హెచ్ డబ్ల్యు ఓ శ్రీమతి షహన్ తాజ్ అధ్యక్షతన బుధవారం అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ట్రస్ట్ సభ్యులు హరినాథ్ రెడ్డి , శ్రీమతి సౌజన్య దంపతుల కుమారుడు దినేష్ కార్తికేయ పుట్టినరోజు సందర్భంగా పదిమంది విద్యార్థులకు 17 రకాల విద్యా సామాగ్రి అందించారు. ఇంగ్లీష్ గ్రామర్ పుస్తకాలు అందించారు. ఈ సందర్భంగా నిర్మలమురళి మాట్లాడుతూ ఒక కుటుంబాన్ని నడపాలంటే మహిళలదే కీలక పాత్ర అన్నారు. అలాగే మహిళలకు గుర్తింపు రావాలంటే చదువు తప్పనిసరి అన్నారు. విద్యార్థులు ఎన్ని ఆటంకాలు ఎదురైనా సహనం ఓర్పుతో అనుకున్న లక్ష్యాలను సాధించాలన్నారు. అనుకున్న దాన్ని సాధించే వరకు సాధన చేయాలని సూచించారు.



## ఈనాటి తెలుగోడు దినపత్రిక 2026 క్యాలెండర్లు ఆవిష్కరణ

**పెద్దపప్పూరు (తెలుగోడు), డిసెంబర్ 31:**
పెద్దపప్పూరు మండల కేంద్రంలోని రామకోటి కాలనీలో ఈనాటి తెలుగోడు క్యాలెండర్లు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రమీల, గట్టు చార్లెస్, దావీదు, విలేకరి చంద్ర, భార్గవ తదితరులు పాల్గొన్నారు.





పార్లమెంటరీ ఉపాధ్యక్షురాలు రత్నమ్మ నరసింహమూర్తిని సన్మానిస్తున్న టీ సెల్ అధ్యక్షుడు మారుతి ప్రసాద్ కుటుంబ సభ్యులు

## పార్లమెంటరీ ఉపాధ్యక్షురాలు రత్నమ్మ నరసింహమూర్తికి సన్మానం

**అమరాపురం (తెలుగోడు) డిసెంబర్ 31:**
అమరాపురం గ్రామానికి చెందిన మాజీ జెడ్పిటిసి నరసింహమూర్తి భార్య రత్నమ్మ మాజీ సర్పంచ్ మాజీ ఎంపీపీ , హిందూపురం పార్లమెంటరీ ఉపాధ్యక్షురాలుగా రత్నమ్మ నరసింహమూర్తి ని నియమించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ మరియు శ్రీ సత్య సాయి జిల్లా అధ్యక్షులు ఎమ్మెస్ రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామికి ధన్యవాదాలు, క ృతజ్ఞతలు తెలిపారు. మడకశిర టీడీపీ సెల్ అధ్యక్షుడు మారుతి ప్రసాద్ కుటుంబ సభ్యులు హిందూపురం పార్లమెంటరీ ఉపాధ్యక్షురాలుగా ఎంపికైన రత్నమ్మ నరసింహమూర్తి ఇంటిలో ఘనంగా శాలువాలు, పూలమాలలతో సన్మానం చేశారు. ఈ సందరరేగా హిందూపురం పార్లమెంటరీ ఉపాధ్యక్షురాలు రత్నమ్మ నరసింహమూర్తి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిరావేం నుండి పార్టీ కోసం ఎనలేని క ృషి చేశామని అందువల్ల తమపై నమ్మకం ఉంచి అధిష్టానం గుర్తించిందని తెలిపారు. ప్రతి ఒక్కరూ తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు.

## ఎలుగుబంటి దాడిలో యువకుడికి తీవ్ర గాయాలు

**రోళ్ల (తెలుగోడు), డిసెంబర్ 31:**
మండల పరిధిలోని కొడగార్లగుట్ట గ్రామంలో మంగళవారం రాత్రి ముద్ద రాజు అనే యువకునికి ఎలుగుబంటి దాడి చేసి తీవ్రంగా గాయపరిచింది. వివరాలకు వెళితే ముద్దరాజు తన పొలంలో సాగుచేసిన పంటకు నీరు పారించడానికి వెళ్లిన సమయంలో పొదలచాటున ఉన్న ఎలుగుబంటి దాడి చేసి తీవ్రంగా గాయపరచడంతో ఎడమ చేతికి బలమైన గాయాలైనాయి. తలపైన, ముఖం మీద వీపు పైన, తీవ్రంగా గాయపరిచింది. అతనిని వెంటనే హిందూపురం ఆసుపత్రికి తరలించి వైద్య చికిత్సలు అందిస్తున్నారు.



## రైతన్నలకు పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ

*తహసిల్దార్ స్వర్ణలత ..*

**బత్తలపల్లి (తెలుగోడు), డిసెంబర్ 31:**
మండలంలో రిసర్వే పూర్తయిన గ్రామాలకు సంబంధించిన కొత్త పట్టాదారు పాసు పుస్తకాలను పంపిణీ చేయనున్నట్లు బత్తలపల్లి తహసిల్దార్ స్వర?లత తెలిపారు. బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ



మండలంలోని రీ సర్వే పూర్తయిన అప్పరా చెరువు, చెన్నరాయపట్నం గ్రామాలకు జనవరి 6, 7 తేదీలలో రాఘవంపల్లి గ్రామం నందు గ్రామ సభలు నిర్వహించి బయోమెట్రిక్ ద్వారా పంపిణీ చేసినట్లు తెలిపారు. ఆయా గ్రామాల్లోని రైతన్నలు ఈ కార్యక్రమానికి తప్పనిసరిగా తమ వద్దనున్న పాత పాసు పుస్తకాలు, ఆధార్ కార్డులతో సకాలంలో గ్రామ సభలకు హాజరై తమ పాసుపుస్తకాలు తీసుకోవాలని తహసిల్దార్ తెలిపారు.



మృతి చెందిన శిరీష్ రెడ్డి

## విద్యుదాఘాతంతో యువకుడి మృతి

**రోళ్ల (తెలుగోడు), డిసెంబర్ 31 :**
రోళ్ల మండలం జీఎన్ పాళ్యం గ్రామం అలుపనపల్లికి చెందిన శిరీష్ రెడ్డి (30) విద్యుదాఘాతానికి గురై దుర్మరణం చెందారు.. అలుపనపల్లికి చెందిన గంగమ్మ చిన్నప్పరెడ్డి దంపతులకు నలుగురు కుమారులు, ముగ్గురు కుమార్తెలు నాల్గవ కుమారుడు శిరీష్ రెడ్డి కూలి పని నిమిత్తం అలుపనపల్లికి వెళ్లారు. సాయంత్రం వరకు పని చేసి ఇంటికి చేరుకొనే ముందు ఓ రైతు పొలం వద్ద ఉన్న ట్రాన్సార్మర్స్ నుంచి వైర్లు లాగి లైట్లు వెలిగించాడనికి కనెక్షన్ ఇస్తుండగా అకస్మాత్తుగా విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే శిరీష్ రెడ్డి మ ృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎస్ ఐ గౌతమి సంఘటన స్థలాన్ని పరిశీలించారు.. మ ృతుని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు..

# ప్రజల ఆరోగ్యమే కూటమి ప్రభుత్వ ప్రథమ లక్ష్యం

### గ్రామీణ ప్రజలకు చేరువైన వైద్య, పరిపాలనా, రైతు సేవలు.. ముదిగుబ్బలో అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభం మంత్రి సత్యకుమార్ యాదవ్..

**ముదిగుబ్బ (తెలుగోడు) డిసెంబర్ 31:**
ముదిగుబ్బ మండలంలో చేపట్టిన పలు కీలక అభివృద్ధి కార్యక్రమాలను రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ బుధవారం వర్చువల్ విధానంలో శుభారంభం చేశారు. ముదిగుబ్బ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో నూతనంగా నిర్మించిన బ్లాక్ పబ్లిక్ హెల్త్ యూనిట్ భవనంతో పాటు, రామస్వామి తండా, గాండ్లవారిపల్లి, అడవిబ్రహ్మణపల్లి తండాల్లో నిర్మించిన గ్రామ సచివాలయాలు, రైతు సేవా కేంద్రాలు, హెల్త్ వెల్నెస్ సెంటర్లను మంత్రి ప్రారంభించారు. అదేవిధంగా రాళ్ల అనంతపురం నుంచి కొడవండ్లపల్లి వరకు గంగిరెడ్డిపల్లి మీదుగా నిర్మించిన కాజ్‌వే వంతెనను కూడా వర్చువల్‌గా ప్రారంభించారు. అనారోగ్య కారణాల వల్ల మంత్రి ప్రత్యక్షంగా హాజరు కాలేకపోయినా, వర్చువల్ మాధ్యమం ద్వారా కార్యక్రమాలను ప్రారంభిస్తూ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసులు, మంత్రి కార్యాలయ ఇన్‌చార్జ్ హరీష్ బాబు, జిల్లా అధికారులు ఆయా భవనాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ వర్చువల్‌గా మాట్లాడుతూ గ్రామాలే అభివ ృద్ధికి మూల కేంద్రాలని, గ్రామీణ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రజల ఆరోగ్యానికి అత్యున్నత ప్రాధాన్యత ఇస్తూ కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. ప్రతి గ్రామంలో వైద్య సేవలు అందుబాటులోకి రావాలన్న లక్ష్యంతోనే బ్లాక్ పబ్లిక్ హెల్త్ యూనిట్లు, విలేజ్ హెల్త్ క్లినిక్స్ ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు.
కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం 2017లో రాష్ట్రానికి వేల సంఖ్యలో హెల్త్ వెల్నెస్ సెంటర్లు మంజూరైనా, గత ప్రభుత్వాల నిర్లక్ష్యంవల్ల అనేక కేంద్రాలు పూర్తికాలేదని విమర్శించారు. ప్రస్తుతం 15వ ఆర్థిక సంఘం నిధులు, పీఎం అభిమ్ పథకం కింద కేంద్ర ప్రభుత్వం రూ.1200 కోట్లు మంజూరు చేయడంతో, నిలిచిపోయిన సుమారు 4,500 విలేజ్ హెల్త్



రూ.15 వేలు పెన్షన్ పంపిణీ చేస్తున్న దృశ్యం

క్లినిక్స్ పనులను వేగవంతంగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తున్నామని తెలిపారు.
ఈ కేంద్రాల ద్వారా గ్రామాల్లో వ ృద్ధులు, పేదలు, గరిణేులు, దీరెకాలిక వ్యాధులతో బాధపడేవారికి ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ల ద్వారా వైద్య పరీక్షలు, మందుల పంపిణీ, ప్రాథమిక ఆరోగ్య సేవలు అందుతాయని చెప్పారు. అదేవిధంగా ప్రతి పౌరుడికి ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డు రూపొందించే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని వెల్లడించారు. గ్రామ సచివాలయాలు గ్రామ పరిపాలనకు కేంద్ర బిందువులుగా మారాయని, ప్రభుత్వ సేవలు ప్రజల ఇంటి ముంగిటకే చేరేలా ఇవి కీలకంగా పనిచేస్తున్నాయని అన్నారు. రైతు సేవా కేంద్రాల ద్వారా విత్తనాలు, ఎరువులు, పంటలపై సలహాలు, ప్రభుత్వ పథకాల సమాచారం ఒకే చోట రైతులకు అందుతుందని పేర్కొన్నారు. రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. అనంతరం పూజారి తాండా, రామస్వామి తాండాల్లో అర్హులైన లబ్ధిదారులకు సామాజిక భద్రత పింఛన్లను పంపిణీ చేశారు. పేదల జీవన భద్రతకు పింఛన్లు కీలకమని, ప్రభుత్వం ఎల్లప్పుడూ పేదల పక్షానే ఉంటుందని నాయకులు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డా.ఫైరోజ్ బేగం, ఆర్డీవో మహేష్, తహసిల్దార్ నారాయణస్వామి, ఎంపీడీవో శకుంతల, ఎంపీపీ ఆదినారాయణ యాదవ్, డిఐఓ సురేష్ బాబు, డిప్యూటీ డిఎంహెచ్వో డా.చెన్నారెడ్డి, ఇన్‌చార్జి డిపిఎమ్ఓ నాగేంద్ర నాయక్, స్థానిక వైద్యాధికారి డా. రాజేంద్ర, సచివాలయ సిబ్బంది, ఎన్డీఏ కూటమి నాయకులు, పలువురు ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.




బ్లాక్ పబ్లిక్ హెల్త్ యూనిట్ భవనాన్ని ప్రారంభిస్తున్న డిఎంహెచ్వో డా.ఫైరోజ్ బేగం, ఆర్డీవో ఆర్డీవో మహేష్, సమావేశంలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యదర్శి శీన, హరీష్ బాబు

# సేంద్రియ వ్యవసాయంతో అధిక దిగుబడులు

**బత్తలపల్లి (తెలుగోడు), డిసెంబర్ 31:**
సేంద్రియ వ్యవసాయం వల్ల రైతన్నలకు పెట్టుబడి తగ్గి నాణ్యమైన దిగుబడి వస్తుందని జిల్లా వనరుల కేంద్రం సహాయ వ్యవసాయ సంచాలకులు శైలకుమారి, ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ రామసుబ్బయ్య పేర్కొన్నారు. బుధవారం బత్తలపల్లి మండలం రామాపురం గ్రామంలో రైతన్నలకు సేంద్రియ వ్యవసాయం మీద అవగాహన కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి ఓపిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా వనరుల కేంద్రం సహాయ వ్యవసాయ సంచాలకులు శైల కుమారి, ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ రామసుబ్బయ్య హాజరయ్యి రైతన్నలకు సేంద్రియ వ్యవసాయం మీద ముఖ్యమైన సూచనలు చేశారు. సేంద్రియ వ్యవసాయం వల్ల రైతన్నలకు పెట్టుబడి తగ్గి నాణ్యమైన దిగుబడి, తద్వారా పండించిన పంటలకు మార్కెట్లో అధిక ధర పలుకుతుందని తెలిపారు. ముఖ్యంగా భూసార పరీక్షల ద్వారా భూమి యొక్క ఆరోగ్యాన్ని తెలుసుకోవడం, రైతులు తమ పంటల దిగుబడిని పెంచుకోవచ్చు, అనవసరమైన ఖర్చులను తగ్గించుకోవచ్చంటూ సేంద్రియ వ్యవసాయం




సేంద్రియ వ్యవసాయంపై రైతన్నలకు సూచనలు ఇస్తున్న శాస్త్రవేత్తలు



సేంద్రీయ వ్యవసాయంపై రైతన్నలకు అవగాహన కల్పిస్తున్న మండల వ్యవసాయ అధికారి ఓబిరెడ్డి

ఆవశ్యకతను వివరిస్తూ ఈ సభలో ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ రామసుబ్బయ్య మాట్లాడుతూ,భూసార పరీక్ష ద్వారా నేలలో ఏ పోషకాలు తక్కువగా ఉన్నాయో తెలుసుకొని, వాటికి అనుగుణంగా ఎరువులు వాడటం వల్ల పంటల ఎదుగుదల బాగుంటుంది, దిగుబడి పెరుగుతుందన్నారు. అలాగే పెట్టుబడి ఖర్చులను తగ్గించుకోవచ్చు అన్నారు. విచక్షణారహితంగా రసాయన ఎరువులు వాడటం వలన నేల సహజత్వం దెబ్బతింటుందన్నారు. భూసార పరీక్ష ఆధారంగా ఎరువులు వాడటం వలన నేల ఆరోగ్యం పరిరక్షించపడుతుందన్నారు. అలాగే పంట మార్పిడి చేసుకోవడం ద్వారా చీడ పీడల వ ృద్ధితి తగ్గుతుందని తెలిపారు. సేంద్రియ వ్యవసాయం ప్రాముఖ్యతను గుర్తించి, దాని వలన కలిగే ప్రయోజనాలను పొందాలని రైతులన్నలకు అవగాహన కల్పించారు. తమ వ్యవసాయాన్ని మరింత లాభదాయకంగా మార్చుకోవాలని కోరారు. సేంద్రియ వ్యవసాయ పద్ధతుల ద్వారా రైతులు ఆర్థికంగా బలపడటమే కాకుండా, ఆరోగ్యకరమైన పంటలను పండించగలరు, పర్యావరణాన్ని కాపాడిన వారవుతారని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఓపిరెడ్డి, గ్రామ వ్యవసాయ సహాయకులు నాగార్జున, సిబ్బంది,గ్రామ రైతులు పాల్గొన్నారు.

# ఎస్టీయూ 2026 డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

### ఉపాధ్యాయ లోకానికి దిశానిర్దేశం చేసే సమాచారంతో ఎస్టీయూ డైరీ.. ఎంఈఓ రమణప్ప..

**ముదిగుబ్బ (తెలుగోడు), డిసెంబర్ 31:**
ముదిగుబ్బ మండల విద్యాధికారి కార్యాలయం ఆవరణలో రాష్ట్రోపాధ్యాయ సంఘం (ఎస్టీయూ) రూపొందించిన 2026 సంవత్సరానికి సంబంధించిన డైరీ, క్యాలెండర్‌ను బుధవారం ఎంఈఓ రమణప్ప ఆవిష్కరించారు. ఉపాధ్యాయులకు అవసరమైన సమగ్ర సమాచారం, ప్రభుత్వ ఉత్తర్వులు (జీవోలు), విద్యారంగానికి సంబంధించిన కీలక అంశాలతో రూపొందించిన ఈ డైరీ ఉపాధ్యాయులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని రమణప్ప పేర్కొన్నారు. ఈ సందరరేగా జిల్లా ఎస్టీయూ అధ్యక్షులు హరిప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయుల వ ృత్తి, సేవా నిబంధనలు, జీవోలు, విద్యారంగానికి సంబంధించిన తాజా మార్పులతో కూడిన ఎస్టీయూ డైరీ ఉపాధ్యాయ లోకానికి దిశానిర్దేశం చేస్తుందని అన్నారు. డైరీలో పొందుపరిచిన అనుబంధ సమాచారం ఉపాధ్యాయులతో పాటు ఇతర ప్రభుత్వ ఉద్యోగులకు కూడా ఉపయోగపడేలా ఉండడం అభినందనీయమని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు తమ హక్కులు, బాధ్యతలపై అవగాహన పెంపొందించుకోవడానికి ఈ డైరీ ఎంతో దోహదపడుతుందని అన్నారు.
అదేవిధంగా ఉపాధ్యాయులు, విద్యారంగ సంక్షేమం కోసం ఎస్టీయూ సంఘం చేస్తున్న నిరంతర క ృషి ప్రశంసనీయమన్నారు. ప్రభుత్వ పాఠశాలల అభివ ృద్ధికి ఉపాధ్యాయులు, సంఘ నాయకులు, అధికారులు అందరూ సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. సమస్యలపై, జీవోలపై పూర్తి అవగాహన కలిగిన నాయకత్వం ఎస్టీయూలో ఉందని తెలిపారు. ఈ సందరరేగా ప్రభుత్వాన్ని ఉద్దేశించి పలు డిమాండ్లు కూడా చేశారు. వెంటనే పీఆర్సీ కమిషన్‌ను నియమించి 30 శాతం మధ్యంతర భ ృతి ప్రకటించాలని, పెండింగ్‌లో ఉన్న డీఏలను నూతన సంవత్సర కానుకగా ప్రకటించాలని కోరారు. అదేవిధంగా దీరెకాలంగా పెండింగ్‌లో ఉన్న బకాయిలను విడతలవారీగా ఉపాధ్యాయుల ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిలర్ ఈశ్వరయ్య, ఎస్టీయూ మండల అధ్యక్షులు నారాయణస్వామి, సీనియర్ నాయకులు సురేంద్ర, రాజు, కేశప్ప, సాయినాథ్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. పెద్ద సంఖ్యలో మహిళా ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.




ఎస్టియు క్యాలెండర్, డైరీని ఆవిష్కరిస్తున్న ఎంఈఓ రమణప్ప



పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయుడు వేదాచలంను సన్మానించిన మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి

## పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయుడికి ఘన సన్మానం

**రోళ్ల (తెలుగోడు), డిసెంబర్ 31 :**
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని శ్రీమతి గిరిజమ్మ అధ్యక్షతన పాఠశాలలో ఆంగ్ల ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న బి. వేదాచలం పదవీ విరమణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో విశిష్ట అతిథిగా బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి హాజరై బి. వేదాచలంని శాలువా పూలమాలతో సన్మానించారు.ఈ సందరరేగా మాజీ శాసనమండలి సభ్యులు గుండుమల తిప్పేస్వామి మాట్లాడుతూ బి. వేదాచలం వ ృత్తి పట్ల అంకిత అంకితభావం సామాజిక స్ప ృహతో ఎంతోమంది విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తయారు చేశారన్నారు ఈ కార్యక్రమంలోమడకశిర మండల విద్యాశాఖ అధికారులు శ్రీనివాస్ భాస్కర్, కే. నరసింహమూర్తి, మండలంలోని వివిధ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె విశ్వనాథ్, రామదాస్, జాబేజ్, ప్రభురాజ్,యూటీఫ్ శ్రీ సత్య జిల్లా గౌరవ అధ్యక్షులు కే. భూతన్న జిల్లా కార్యదర్శి డి. నరసింహప్ప మడకశిర మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వీ.యన్. మాలింగప్ప, వై. జోగప్ప నంజప్ప ,ఓబన్న,మూడ్లగిరియప్ప, బాబు, రమేష్, విజయ్ భాస్కర్,పి. సూర్యనారాయణ, నారాయణస్వామి, సిఎన్ మూర్తి, ఉపాధ్యాయులు విద్యార్థులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



పదవీ విరమణ పొందిన అంగన్వాడీ కార్యకర్త కార్యకర్తలు, హెల్పర్లను సన్మానించిన దృశ్యం

## కార్యకర్తలు, హెల్పర్ల సేవలు అభినందనీయం

*సూపర్వైజర్ లీలావతి ..*

**రోళ్ల (తెలుగోడు), డిసెంబర్ 31 :**
విధినిర్వహణలో అంగన్వాడి కార్యకర్తలు, హెల్పర్ల సేవలు అభినందనీయమని సూపెర్వైజర్ లీలావతి పేర్కొన్నారు.బుధవారం మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ భవన్ లో జీరిగేపల్లి కార్యకర్త జుంజమ్మ, బాజయ్యపాళ్యం హెల్పర్ కరియమ్మ ఆవినకుంట హెల్పర్ జయమ్మ లు బుధవారం పదవి విరమణ పొందారు.ఈ సందర్భంగా వారికి పూల మాల వేసి శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ సందరరేగా వారు మాట్లాడుతూ అంగన్వాడిలో చిన్నారులకు పూర్వ బార్య దశలో విద్యాభ్యాసం అందించి,వారికి చేసిన సేవలు వారి జీవితానికి ఎంతో మేలు చేస్తుందని తెలిపారు.తమ శేష జీవితం ఆయురారోగ్యాలతో గడపాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ భాగ్యమ్మ,మంజమ్మ విజయలక్ష్మి,రాజేశ్వరి, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ సామాజిక తనిఖీ బహిరంగ సభ

*అధికార పక్షం పెత్తనానికి వేదికగా మారిన వైనం..*
*ప్రజాప్రతినిధులకు కనీస సమాచారం ఇవ్వని అధికారులు..*

**బత్తలపల్లి (తెలుగోడు), డిసెంబర్ 31:**
గ్రామాల్లో ప్రజల చేత ఎన్నుకోబడిన సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులకు కనీస సమాచారం ఇవ్వకుండా అధికారులు ఉపాధి హామీ సామాజిక తనిఖీ బహిరంగ సభ నిర్వహించడాన్ని అధికార పక్ష పెత్తనానికి వేదికగా మారింది. బుధవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయ ఆవరణంలో ఎంపీపీ బగ్గిరి త్రివేణి అధ్యక్షతన ఉపాధిహామీ పథకంలో ఏప్రిల్ 2024 నుంచి మార్చి 2025 వరకు మండలంలో జరిగిన ఉపాధిహామీ పనులపైన సామాజిక తనిఖీ బహిరంగసభను నిర్వహించారు. ఈ సభకు ముఖ్యఅతిథులుగా ప్రోసేడింగ్ ఆఫీసర్ శమంతల, ఏపీడీ వెంకటాచలపతి, అబూ దేశ్ మెన్ శివారెడ్డి హాజరై విచారణ చేపట్టడం జరిగింది. 2024-25వ ఆర్థిక సంవత్సరంలో రూ.10.12కోట్లతో పనులు చేపట్టినట్లు అధికారులు వివరించారు. ఈ పనులలో ఎక్కువగా ఇంకుడు గుంతలు, కాలువ పనులు, సీసీ రోడ్లు, పశువుల షెడ్లు, పండ్ల మొక్కలు, బౌండరీ ట్రెంట్లు, స్ట్రాగల్ ట్రెండ్ తదితర పనులు చేపట్టాడు. ఈ పనులపై గత నెల 24 నుంచి ఈ నెల 24వ తేదీ వరకు గ్రామాలలో సోషల్ ఆడిట్ సిబ్బంది పనులను పరిశీలించి గ్రామసభలను నిర్వహించారు. ఈ సందరరేగా ఈ ఆర్థిక సంవత్సరంలో దంపెట్లలో రూ.5,577లు, సంగాలలో రూ.2,000లు, ఓబుళాపురంలో రూ.3,000, సంజీవపురంలో రూ.5,633. పోట్లమర్రిలో రూ.1,832 లు, ముష్టూరులో రూ.666లు, డి చెర్లోపల్లిలో రూ.5,000లు, మాల్యవంతంలో రూ.5,000లు, తంబాపురంలో రూ.7.720లు, గరికలపల్లిలో రూ.7.237లు, నల్లబోయనపల్లిలో రూ.14,445 లు, అప్పరాచెరువులో రూ.9,000లు, బత్తలపల్లిలో రూ.4,000లు మొత్తం రూ.71,110లు ప్రభుత్వ ధనం దుర్వినియోగం అయిందని దీనిని రికవరీ చేయాలని ఆదేశించారు. వీటిలో రూ.41,110లు" రికవరీగానూ రూ.30,000లు పెనాల్టీగా ఉపాధిహామీ పథకం సిబ్బందికి విధించి రికవరీకి ఆదేశించారు. ఈ తనిఖీలలో ఎక్కువగా పనుల వద్ద బోర్డులు లేకపోవడం, నాటిన మొక్కలు ఎండిపోవడం వంటి ఫిర్యాదులు సభ ద ృష్టికి వచ్చాయి.
అనంతరం వారు మాట్లాడుతూ ఉపాధి సిబ్బంది క్షేత్రస్థాయిలో తిరుగుతూ పనులు సక్రమంగా జరిగేలా, కూలీలకు తగిన కూలి పడేలా పనులు కల్పించాలని ఆదేశించారు. ఈ సభకు ప్రజా ప్రతినిధులను ఆహ్వానించలేదని సర్పంచులు మండిపడ్డారు. మండలంలో ఎక్కువ మంది వైఎస్సార్సీపి తరపున సర్పంచులు ఉండడంతో కూటమి నాయకుల అండతో ఉన్న ఫీల్డ్ అసిస్టెంట్లు అధికారులు వారిని ఆహ్వానిందలేదని తెలుస్తోంది. సర్పంచులకు, ఎంపీటీసీలకు సమాచారం ఇవ్వలేదని పలువురు సర్పంచులు, ఎంపీటేస్ సభ్యులు తెలిపారు. ఇన్ని లోపాలు జరుగుతున్న, ఫీల్డ్ అసిస్టెంట్లు కూటమి నాయకుల అండ చూసుకొని ఇష్టారాజ్యాంగా వ్యవహరిస్తున్నారని ప్రజలు చర్చించుకుంటున్నారు. ప్రజా ప్రతినిధులను గౌరవించకుండా, కేవలం అధికార పార్టీ నాయకుల కనుసన్నల్లో పనిచేస్తున్న అధికారుల తీరుపై ఉన్నతాధికారులు స్పందించాల్సిన అవసరం ఉంది.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ నరసింహనాయుడు, ఎస్ఆర్డి భాస్కర్, ఎస్టీఎం లోకేష్రెడ్డి, అసిస్టెంట్ దీవీఓ నాగేశ్వరరావు డిఅర్పీలు నాగేంద్రప్రసాద్, వైఎస్ఆర్సిపి మాజీ మండల కన్వీనర్ బగ్గిరీ బయపరెడ్డి,టీడీపీ మండల తన్వీనర్ నారాయణరెడ్డి, సుబ్బరాయుడు, సురేంద్రనాయుడు, సర్పంచు చిన్న ముసలప్పు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ నాగార్జున, టెక్నికల్, ఫీల్డ్ అసిస్టెంట్లు, సామాజిక తనిఖీ బ ృందం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




బహిరంగ సభలో పాల్గొన్న అధికారులు, ఎంపీపీ బగ్గిరి త్రివేణి



మంచం మీద ఉన్న వృద్ధురాలికి పింఛన్ అందజేస్తున్న టీడీపీ నేత మల్లికార్జున. నాగలాపురంలో పింఛన్లు పంపిణీ చేస్తున్న సొసైటీ అధ్యక్షులు కందనాతి నరసప్ప.
జాలవాడిలో పింఛన్లు పంపిణీ చేస్తున్న టీడీపీ నాయకులు, చిన్నకడబూరులో పింఛన్లు పంపిణీ చేస్తున్న టీడీపీ నేత గోనుమాను నరసన్న

# అట్టహాసంగా ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ

### అవ్వాతాతలకు భరోసా ..

**పెద్దకడబూరు (తెలుగోడు), డిసెంబర్ 31:**
పెద్దకడబూరు మండల పరిధిలోని వివిధ గ్రామాలలో బుధవారం ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. పెద్దకడబూరు



సామాజిక పింఛన్ల పంపిణీ చేస్తున్న టీడీపీ నేత నరవ రమాకాంతరెడ్డి

గ్రామంలో టీడీపీ రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి అవ్వాతాతలకు పింఛన్లు పంపిణీ చేశారు. ఎస్సీ కాలనీలో టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోడిగుడ్ల ఏసేపు, బీసీ కాలనీలో టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి మొట్రు రామాంజనేయులు, టీడీపీ బూత్ కమిటీ ఇన్ చార్జ్ తలారి అంజీ, సొసైటీ అధ్యక్షులు మీ సేవ ఆంజనేయులు, బీసీ సాధికార రాష్ట్ర కమిటీ సభ్యులు మల్లికార్జున, టీడీపీ ఎస్సీ సెల్ నాయకులు బొగ్గుల నరసన్న వృద్ధులు, వికలాంగులు, వితంతులకు పింఛన్లు పంపిణీ చేశారు. బసలదొడ్డిలో టీడీపీ మండల అధ్యక్షులు గవిగట్టు మల్లికార్జున, చిన్నతుంబళంలో టీడీపీ నాయకులు వీరేష్ గౌడ్, సాగునీటి సంఘం



చిన్నతుంబళంలో పింఛన్లు పంపిణీ చేస్తున్న టీడీపీ నాయకులు

అధ్యక్షులు నారాయణ, టీడీపీ యువనేత శివ, టీడీపీ గ్రామ అధ్యక్షులు నరసింహులు, నాగలాపురంలో సొసైటీ అధ్యక్షులు కందనాతి నరసప్ప, జాలవాడిలో టీడీపీ మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ ముక్కన్న, డీలర్ శ్రీనివాసులు, కంబళదిన్నెలో టీడీపీ నాయకులు నాగేంద్ర, శంకర్, కంబదహాల్ లో టీడీపీ ఆర్గనైజింగ్ సెక్రటరీ మునెప్ప అవ్వాతాతలకు సామాజిక పింఛన్లను అందజేశారు.
హెచ్ మురవణిలో సాగునీటి సంఘం అధ్యక్షులు సత్యన్న గౌడ్, టీడీపీ గ్రామ అధ్యక్షులు సొంటెన్న, యూనిట్ ఇన్ చార్జ్ దుమ్మల శివ, బూత్ ఇన్ చార్జ్ రామలింగ, జనార్దన్, హనుమాపురంలో టీడీపీ నాయకులు బీపీ ఈరన్న, రంగన్న, పెద్దయ్య, రాజశేఖర్, చిన్నకడబూరులో ఆర్టీఎస్ తాలూకా కన్వీనర్ దశరథ రాముడు, టీడీపీ మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ గోనుమాను నరసన్న, కోసిగి మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కలుగొట్ల లక్ష్మన్న, బాపులదొడ్డిలో టీడీపీ నాయకులు నర్సిరెడ్డి, పీకలబెట్టలో టీడీపీ నాయకులు తోవి ఈరన్న, హనుమంతు అవ్వాతాతలకు పింఛన్లను పంపిణీ చేశారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్లు అవ్వాతాతలకు వరంలాంటివని అన్నారు. ప్రతి నెల క్రమం తప్పకుండా ఇంటి వద్దకే పింఛన్లు అందజేస్తున్న ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుకే దక్కిందన్నారు. సామాజిక పింఛన్ల కోసం కూటమి ప్రభుత్వం నెలకు కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు బాపులదొడ్డి కేశవ, నరసింహులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



హనుమాపురంలో పింఛన్లు పంపిణీ చేస్తున్న టీడీపీ నేత బీపీ ఈరన్న. కంబదహాల్ పింఛన్లు పంపిణీ చేస్తున్న టీడీపీ నేత మునెప్ప



పింఛన్లు పంపిణీ చేస్తున్న ఆర్టీఎస్ తాలూకా కన్వీనర్ దశరథ రాముడు. బాపులదొడ్డిలో పింఛన్లు పంపిణీ చేస్తున్న టీడీపీ నేత నర్సిరెడ్డి.
పింఛన్లు పంపిణీ చేస్తున్న టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోడిగుడ్ల ఏసేపు. బీసీ కాలనీలో పింఛన్లు పంపిణీ చేస్తున్న టీడీపీ నేత తలారి అంజీ

## నేడు దేశం సీనియర్ నాయకుడు సురేష్ కుమార్ యాదవ్ జన్మదిన వేడుకలు

**అమరాపురం (తెలుగోడు) డిసెంబర్ 31:**
. మండల కేంద్రమైన అమరాపురం జడ్పిటిసి, మాజీ సర్పంచ్, మాజీ ఎంపీపీ, రత్నమ్మ నరసింహమూర్తి కుమారుడు దేశం పార్టీ సీనియర్ నాయకుడు కె .సురేష్ కుమార్ యాదవ్ జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా నిర్వహిస్తున్నట్లు అభిమానులు తెలిపారు. పెట్రోల్ బంక్ వద్ద జన్మదిన వేడుకలను జరుపనున్నట్లు, అభిమానులు అధిక సంఖ్యలో తరలిరావాలని అభిమానులు కోరారు.





మాట్లాడుతున్న ఎస్ఐ నిరంజన్ రెడ్డి

## రోడ్డు భద్రతపై అవగాహన ర్యాలీ

*నియమాలు తప్పనిసరిగా పాటించాలి..*
*ఎస్ఐ నిరంజన్ రెడ్డి..*

**పెద్దకడబూరు (తెలుగోడు), డిసెంబర్ 31 :**
రోడ్డు భద్రత నియమాలపై ఎస్ఐ నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం పెద్దకడబూరు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు అవగాహన ర్యాలీ నిర్వహించారు. స్థానిక పోలీసు స్టేషన్ నుంచి ఆర్టీసీ బస్టాండ్ వరకు గ్రామ పురవీధుల గుండా రోడ్డు భద్రత నియమాలను తప్పనిసరిగా పాటించాలని నినాదాలు చేస్తూ ర్యాలీ చేశారు. ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో విద్యార్థులు మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ద్విచక్ర వాహనాలు నడిపేవారు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, తద్వారా ప్రమాదాల నుంచి బయట పడవచ్చునని తెలిపారు. వాహనాల నడిపే వారికి లైసెన్స్ తప్పనిసరిగా ఉండాలన్నారు. రోడ్డు భద్రత నియమాలను అతిక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ శివరాములు, పోలీసు సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



రోడ్డు భద్రతపై అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

## రోడ్డు భద్రత నియమాలు పాటించండి

*సిఐ అశోక్ కుమార్ ..*

**కౌతాళం (తెలుగోడు), డిసెంబర్ 31:**
వాహనదారులు క్షేమంగా గమ్యం చేరడానికి రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని సిఐ అశోక్ కుమార్ అన్నారు. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, డి.ఎస్.పి భార్గవి మంత్రివాడ ఆదేశాల మేరకు కౌతాళంలో సిఐ అశోక్ కుమార్ ఆధ్వర్యంలో బుధవారం ప్రతిభ హైస్కూల్ విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. వైయస్సార్ సర్కిల్‌లో రోడ్డు భద్రతా నియమాలకు సంబంధించి ఆరు సూచనలను సి ఐ అశోక్ కుమార్ డ్రైవర్లకు, ద్విచక్ర వాహనదారులకు, ప్రజలకు వివరించారు. హెల్మెట్ ధరించు ప్రాణాన్ని కాపాడుకో,, సీట్ బెల్ట్ ధరించు క్షేమంగా గమ్యం చేరు... అతివేగం- అదే చివరి ప్రయాణం,, పరిమితికి మించి ప్రయాణికులు గల వాహనాలు ఎక్కరాదు,,, అధిక లోడు రవాణా వద్దు- క్షేమంగా గమ్యం చేరడమే ముద్దు అని తెలియజేస్తూ డ్రంక్ అండ్ డ్రైవ్ వాహనాలు నడిపితే10 వేల



సమావేశంలో మాట్లాడుతున్న సీఐ అశోక్ కుమార్



ర్యాలీ నిర్వహిస్తున్న పోలీసులు, విద్యార్థులు

రూపాయలు జరిమాన విధించబడును. జరిమాన కట్టని పక్షంలో 3 నెలలు జైలు శిక్ష తప్పదని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతిభ హై స్కూల్ సెక్రటరీ సయ్యద్ మైనుద్దీన్, పర్యవేక్షకులు భీమేష్, వ్యాయామ ఉపాధ్యాయుడు శివశంకర్,, పోలీస్ హెడ్ కానిస్టేబుల్ సోముల నాయక్, కానిస్టేబుల్ మద్దిలేటి, మరియు విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

# వైభవంగా గ్రామ దేవతల దేవర మహోత్సవం

**పెద్దకడబూరు (తెలుగోడు), డిసెంబర్ 31 :**
పెద్దకడబూరు మండల పరిధిలోని కంబదహల్ గ్రామంలో వెలసిన శ్రీ మారెమ్మ, దేవమ్మ అవ్వల దేవర మహోత్సవాలు గ్రామ పెద్దల ఆధ్వర్యంలో బుధవారం వైభవంగా జరిగింది. గ్రామ దేవతల విగ్రహాలతో గ్రామ పురవీధుల గుండా ఊరేగిస్తూ ఆయా దేవాలయాల్లో ప్రతిష్టించారు. ఆలయ అర్చకులు శ్రీ మారెమ్మ, దేవమ్మ అవ్వలకు ఆకుపూజ, కుంకుమార్చన, బిల్వార్చన, పంచామృతాభిషేకంతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలోని భక్తుల ఇళ్ల నుంచి మహిళలు కలసాలలతో కుంభాలను ఊరేగింపుగా తీసుకెళ్లి గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి నైవేద్యం సమర్పించారు. గ్రామంలో శాంతి నెలకొనేలా చూడాలని, సమృద్ధిగా పాడి పంటలు కలగాలని, అన్ని వర్గాల ప్రజల మధ్య సామరస్యం



గ్రామ దేవతలకు కుంభాలను ఊరేగిస్తున్న దృశ్యం

పెంపొందించాలని వేడుకొన్నారు.

**పలువురు నేతలు గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు..**
దేవర మహోత్సవం సందర్భంగా గ్రామ సర్పంచ్ దస్తగిరి, వైసీపీ రాష్ట్ర కార్యనిర్వాహక మండల సభ్యులు పురుషోత్తం రెడ్డి, టీడీపీ



ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న టీడీపీ నాయకులు

మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ మునెప్ప, టీడీపీ నాయకులు మల్లకల్, యల్లప్ప, వైసీపీ యువజన విభాగం మండల అధ్యక్షులు సాయి కిరణ్ రెడ్డి, వైసీపీ నాయకులు బుడ్డన్న, చాకలి అంజినయ్య గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. అలాగే టీడీపీ జిల్లా మాజీ అధ్యక్షులు తిక్కారెడ్డి, మంచాల సొసైటీ అధ్యక్షులు రామకృష్ణా?రెడ్డి, టీడీపీ రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి, టీడీపీ యువనేతలు రాకేష్ రెడ్డి, రాజారెడ్డి శ్రీ మారెమ్మ, దేవమ్మ అవ్వలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవర మహోత్సవం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ నిరంజన్ రెడ్డి గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



మహిళలు కలసాలతో కుంభాలను ఊరేగిస్తున్న దృశ్యం



గ్రామ దేవతలు శ్రీ మారెమ్మ, దేవమ్మ అవ్వలకు ప్రత్యేక పూజలు నిర్వహించిన దృశ్యం



## రేపటి నుంచి రీసర్వే పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ

*తహసీల్దార్ సంజీవ రెడ్డి..*

**దువ్వూరు (తెలుగోడు), డిసెంబర్ 31:**
మండలం రీసర్వే ప్రక్రియ పూర్తయిన గ్రామాల్లో అర్హులైన రైతులకు రేపటి (శుక్రవారం) నుంచి పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేయనున్నట్లు తహసిల్దార్ సంజీవ రెడ్డి వెల్లడించారు. బుధవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో ఆయన ఈ వివరాలను వెల్లడించారు. జనవరి 2వ తేదీ నుంచి 9వ తేదీ వరకు ఆయా గ్రామాల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించి పాస్ పుస్తకాలు అందజేస్తామని ఆయన పేర్కొన్నారు. జనవరి 2, 3 తేదీల్లో: గుడిపాడు గ్రామంలో గ్రామసభ నిర్వహించి 1,076 మంది రైతులకు పుస్తకాలు పంపిణీ చేస్తారు. జనవరి 5, అన్నపు శాస్త్రపల్లెలో 435 పుస్తకాలు. జనవరి 6, గొల్లపల్లిలో 349 పుస్తకాలు. జనవరి 7, చల్లబసాయపల్లె, మనేరంపల్లి, రాజుపాలెం రెవెన్యూ గ్రామాలకు కలిపి 556 పుస్తకాలు. జనవరి 8, మరో గ్రామంలో 518 పుస్తకాలు. జనవరి 9, రామచంద్రాపురం రెవెన్యూ పొలానికి సంబంధించి 128 పుస్తకాలను అందజేయనున్నారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రీసర్వే ద్వారా భూ సమస్యలు పరిష్కారమవుతాయని, రైతులందరూ తమకు కేటాయించిన తేదీలలో సంబంధిత ప్రాంతాలకు చేరుకుని పాస్ పుస్తకాలను తీసుకోవాలని కోరారు.

# బండి కాదు మొండి ఇది...!

## నాలుగు గంటలు ఆగిన బస్సు.. టైర్ పంచర్. బోల్ట్ రాక జాప్యం.. ప్రయాణకుల అవస్థలు ..

**ముద్దనూరు (తెలుగోడు) డిసెంబర్ 31:**
స్థానిక పాత బస్టాండు ఆవరణలో బుధవారం తాడిపత్రి డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు పంచరై వీల్ బోల్ట్ రాక దాదాపు నాలుగు గంటల పాటు ఆగిపోయింది. డ్రైవరు, కండక్టర్, పంచరైన చక్రాన్ని బయటికి తీయాలని ప్రయత్నం చేసిన ఓ బోల్ట్ రాకపోవడంతో వారు సమాచారాన్ని సంబంధిత గ్యారేజ్ సిబ్బందికి తెలియపడంతో ఏదో విధంగా చేసుకొని రావాలని డ్రైవర్, కండక్టర్‌ను ఆదేశించినట్టు తెలిసింది. దీంతో ప్రొద్దుటూరు వెళ్లాల్సిన ప్రయాణికులు అవస్థలు పడ్డారు. బస్సు ఆగిన నాలుగు గంటల తర్వాత ఓ ప్రైవేట్ వెల్డర్ ద్వారా బోల్టును కట్ చేయించి, వీల్ ను బయటకు తీసి బిగించారు. అయితే ఈ సమయంలో ఒక రూట్ ప్రొద్దుటూరు కు వెళ్లాల్సిన రూట్ క్యాన్సల్ అయి తాడిపత్రికి వెళ్లాల్సిన సమయానికన్నా దాదాపు గంట ఆలస్యం కావడంతో ఆ సమయంలో తాడిపత్రికి ఏ బస్సులు లేకపోవడంతో ప్రయాణికులు అవస్థలు పడ్డారు. అయితే గ్యారేజ్ లో పనిచేసే సిబ్బంది ఒక మిషన్ ద్వారా ఈ బోల్టును ఎక్కువగా బిగించడంతోనే రాలేకపోయిందని అక్కడున్న వాహన చోదకులు తెలిపారు.బస్సు డిపో నుండి బయటికి బయలుదేరే సమయంలో అన్ని పరీక్షించి పంపాల్సిన బాధ్యత గ్యారేజ్ సిబ్బంది. అలా కాకుండా నిర్లక్ష్యంగా నామమాత్రంగా సర్వీస్ చేసి బస్సులను బయటికి పంపుతూ ప్రయాణికులకు, డ్రైవర్ కండక్టర్లకు ఇబ్బందులకు గురి చేస్తున్నారని ప్రజలు వాపోతున్నారు. ఇలా నిర్లక్ష్యం చేయకుండా ప్రతి బస్సును సరైన పద్ధతిలో సర్వీసింగ్ చేసి బయటకు పంపితే ఎవరికి ఎలాంటి ఇబ్బందులు ఉండవని ఈ విషయాన్ని సంబంధిత గ్యారే సిబ్బంది గమనించాలని ప్రయాణికులు కోరుతున్నారు.



బస్టాండులో నిలిచిపోయిన ఆర్టీసీ బస్సు


మరమ్మతులు చేస్తున్న దృశ్యం


వరి ధాన్యాన్ని పరిశీలిస్తున్న సివిల్ సప్లై మేనేజర్ నాగసుధా

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల తనిఖీ

*సివిల్ సప్లై జిల్లా మేనేజర్ నాగ సుధా ..*

**దువ్వూరు (తెలుగోడు), డిసెంబర్ 31:**
మండలంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సివిల్ సప్లైస్ జిల్లా మేనేజర్ నాగసుధా బుధవారం క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు. ఈ సందరరేగా ఆమె కొనుగోలు ప్రక్రియను పరిశీలించి, రైతులతో నేరుగా మాట్లాడారు. ధాన్యం విక్రయించడంలో రైతులకు ఎదురవుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. క్షేత్రస్థాయిలో కొనుగోలు సాఫీగా జరిగేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ధాన్యం అమ్మిన రెండు మూడు రోజుల్లోనే నేరుగా రైతుల బ్యాంక్ ఖాతాల్లో నగదు జమ చేయబడుతుందని ఆమె హామీ ఇచ్చారు. ప్రభుత్వ మద్దతు ధర క్వింటాకు రూ. 2,300గా నిర్ణయించిందన్నారు.ధాన్యంలో తేమ శాతం 17% లోపు ఉండాలని సూచించారు. రవాణా, గోనె సంచులు మరియు హమాలీ ఖర్చులను ప్రభుత్వమే భరిస్తుందని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ బిజినెస్ మేనేజర్ ఖాదరవల్లి, అసిస్టెంట్ బిజినెస్ మేనేజర్ రఘు, మండల వ్యవసాయ అధికారి అమర్నాథరెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారులు రామ్ చరణ్ కాంతమ్మ, , గ్రామ వ్యవసాయ సహాయకులు మరియు స్థానిక రైతులు పాల్గొన్నారు.



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

## డివైఎఫ్ఐ 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

**బద్వేల్ (తెలుగోడు) డిసెంబర్ 31:**
డివైఎఫ్ఐ కడప జిల్లా కమిటీ ఆధ్వర్యంలో 2026 నూతన సంవత్సర క్యాలెండర్‌ను బద్వేల్ అర్బన్ సిఐ లింగప్ప బద్వేల్ అర్బన్ పోలీస్ స్టేషన్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బద్వేల్ అర్బన్ సిఐ లింగప్ప మాట్లాడుతూ ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరంలో అందరికీ మంచి జరగాలని ప్రతి కుటుంబంలో సంతోషాలు విరజల్లాలని కోరుకుంటున్నాను యువతను చైతన్యపరిచే విధంగా డివైఎఫ్ఐ క్యాలెండర్ ఏర్పాటు చేయడం మంచి పరిణామం అని అందుకు డివైఎఫ్ఐ నాయకత్వానికి శుభాకాంక్షలు అని ఆయన తెలిపారు. డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని మాట్లాడుతూ జిల్లాలలో యువజన సమస్యలు పరిష్కారం కోసం డివైఎఫ్ఐ ముందుండి పోరాడుతుందని ఆయన అన్నారు .యువతను ఆలోచింపచేసే విధంగా ప్రతి ఏడాది డివైఎఫ్ఐ స్వాతంత్ర్య సమరయోధుల గొప్పవాళ్లు చిత్రాలతో ముద్రించడం జరుగుతుందని అన్నారు. రాబోవు నూతన సంవత్సరంలో ఉద్యోగ ఉపాధి కల్పన సాధనే లక్ష్యంగా జాబ్ క్యాలెండర్ కోసం పోరాటాలు సాగిస్తామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి కే నాగేంద్రబాబు,డివైఎఫ్ఐ బద్వేల్ పట్టణ అధ్యక్షులు ఎస్కే మస్తాన్ షరీఫ్, డివైఎఫ్ఐ పట్టణ నాయకులు ప్రవీణ్ కుమార్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# పింఛన్ల పంపిణీ పరిశీలన

## డీసీసీబి చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి..

**బద్వేల్ (తెలుగోడు) డిసెంబర్ 31:**
బద్వేల్ మున్సిపాలిటీ లోని 21,22 వార్డు గాంధీ నగర్‌లో బుధవారం ఎన్.టి.ఆర్. భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని ఉమ్మడి కడప జిల్లా డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి నాయకులు కార్యకర్తల తో కలిసి పరిశీలించి నేరుగా పలువురు లబ్దిదారుల ఇంటివద్దకే వెళ్లి పింఛన్లు పంపిణీచేశారు. పింఛన్లు దారులతో మాట్లాడి వారి యోగక్షేమాలను, కుటుంబ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఇంటివద్దకే వచ్చి పెన్షన్లు అందజేయడంపట్ల లబ్దిదారులు తమ సంతోషం వ్యక్తంచేస్తూ కృతజ్ఞతలు తెలిపారు. వ ృద్దులు, వితంతువులు, దివ్యాంగులు, వ్యాధిగ్రస్థులకు ప్రభుత్వం పింఛన్లను పెద్దమొత్తంలో పెంచి అండగా నిలిచిందని లబ్దిదారులకు వివరించారు. ఈ సందర్భంగా డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తొలిరోజు నుంచి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సియం పవన్ కళ్యాణ్,రాష్ట్ర మంత్రి నారా లోకేష్ లు రాష్ట్రంలో ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా సంక్షేమ విషయంలో వెనుక అడుగు వెయ్యకుండా సంక్షేమ కార్యక్రమాలకు అత్యధిక ప్రాధాన్యతను ఇస్తున్నారని అన్నారు. ప్రతి నెల పెన్షన్ 01 వ తేదీన అందించడమే కాకుండా ఒకవేళ ఆరోజు సెలవు దినం అయితే ముందు రోజు పెన్షన్లు పంపిణీ నిర్వహించడం జరుగుతుందన్నారు.పేదల ముఖంలో చిరునవ్వు చూడాలని వారి ఆర్థిక ఇబ్బందులు గట్టెక్కించాలనే ఉద్దేశంతో సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. వితంతు, వృద్ధాప్య, దివ్యాంగులకు ఆర్థిక భరోసా ఉండేలా ప్రభుత్వం పింఛను మొత్తాన్ని పెంచిన విషయాన్ని ఈ సందరరేగా గుర్తు చేశారు. ఆ మొత్తాన్ని సకాలంలో వారికి అందించి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన మాట నిలబెట్టుకున్నారని మంచూరు సూర్యనారాయణ రెడ్డి పేర్కొన్నారు. మంచూరు సూర్యనారాయణ రెడ్డి వెంట అట్లూరు మండల క్రియాశీల నాయకులు అరవ శ్రీనివాసరెడ్డి, లక్ష్మీ విద్యారణ్య కరస్పాండెంట్ గాజులపల్లి శంకర్ రెడ్డి, వార్డు ఇంచార్జ్ డీలర్ జ్యోతి క ృష్ణా?రెడ్డి, సీనియర్ రిపోర్టర్ కుడమల చిన్నపరెడ్డి, నవీన్ రెడ్డి, తదితరులు ఉన్నారు.


పింఛన్లు పంపిణీ చేస్తున్న డీసీసీబీ చైర్మన్ మంచూరు


పింఛన్లు పంపిణీ చేస్తున్న డీసీసీబీ చైర్మన్ మంచూరు



## బద్వేల్ నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

*మాజీ ఎమ్మెల్యే విజయమ్మ.. నియోజవర్గ ఇన్చార్జ్ రితీష్ రెడ్డి..*

**బద్వేల్ (తెలుగోడు) డిసెంబర్ 31:**
బద్వేల్ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ ఆమె తనయుడు యువనాయకుడు బద్వేల్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త ఇంచార్జ్ రితీష్ రెడ్డి బుధవారం నియోజకవర్గ ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. 2026 ఈ నూతన సంవత్సరంలో ప్రజలంతా సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలు, సిరిసంపదలతో జీవించాలని కోరుకుంటున్నట్లు రితీష్ రెడ్డి, విజయమ్మ లుతెలిపారు. ఈ నూతన సంవత్సరంలో నూతన ఉత్సహంతో నూతన పనులను ప్రారంభించి ఆనందంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ నూతన సంవత్సర వేడుకలు జాగ్రత్తగా నిర్వహించుకోవాలని సూచించారు.


సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఎమ్మెస్ రాజుకి శుభాకాంక్షలు తెలుపుతున్న అనంతపురం పార్లమెంట్ పార్టీ అధ్యక్షులు పూల నాగరాజు , పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి

## ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

*వైఎస్ఆర్సిపి అదనపు సమన్వయకర్త నల్లేరు విశ్వనాథరెడ్డి..*

**బద్వేల్ (తెలుగోడు) డిసెంబర్ 31:**
బద్వేల్ నియోజకవర్గ ప్రజలకు వైఎస్ఆర్సిపి నాయకులకు కార్యకర్తలకు పేరుపేరునా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. 2026 ప్రజల ఆనందాల సంవత్సరం కావాలని, ప్రతి ఇంటా నూతన సంవత్సరంలో సుఖ సంతోషాలు వెల్లివిరియాలని, సంపద, సమృద్ధి కలగాలని విశ్వనాథరెడ్డి ఆకాంక్షించారు. నూతన సంవత్సరంలో ప్రజల జీవితాల్లో గుణాత్మకమైన మార్పులు సాధించడం ద్వారానే పురోగతి సాధ్యమవుతుందని. "కాల ప్రవాహంలో ఎదురొచ్చే మంచి చెడులను సమానంగా స్వీకరించే స్థితప్రజ్ఞతను అలవర్చుకుంటూ ఆశావహ దృక్పథంతో జీవితాలను చక్కదిద్దుకోవాలని అన్నారు. కోతల, ఎగవేతల, అబద్దాల తెలుగుదేశం పార్టీ ప్రభుత్వానికి,ఈ సంవత్సరమైనా భగవంతుడు మంచి బుద్ధిని ప్రసాదించాలని కోరారు. బద్వేల్ నియోజకవర్గ ప్రజల ఆశీస్సులు, దీవెనలు ఎల్లప్పుడూ అందిస్తారని ఆశిస్తూ బద్వేల్ నియోజకవర్గ వైఎస్ఆర్సీపీ అదనపు సమన్వయకర్త నల్లేరు విశ్వనాథరెడ్డి నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



# రబీలో సాగు చేసిన రైతులు పంట నమోదు చేయించుకోవాలి

## మండల వ్యవసాయ అధికారి మారెడ్డి వెంకట కృష్ణారెడ్డి ..

**ముద్దనూరు (తెలుగోడు) డిసెంబర్ 31:**
రబీలో సాగు చేసిన పంటలను రైతులు సంబంధిత అధికారులను సంప్రదించి తప్పనిసరిగా నమోదు చేయించుకోవాలని వ్యవసాయ అధికారి మారేడ్డి వెంకటక ృష్ణా?రెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని వేల్పుచర్ల గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించిన అనంతరం నిర్వహించినట్లు మండల వ్యవసాయ అధికారి మారెడ్డి వెంకట కృష్ణారెడ్డి తెలిపారు. ఆయన మాట్లాడుతూ రబిలో సాగు చేసిన ప్రతి పంటను రైతులు తప్పనిసరిగా పంట నమోదు చేసుకోవాలి అన్నారు. పంట నమోదు కాకపోతే వ్యవసాయ ద్వారా అమలు చేసే ఏ పథకం వర్తించదు అన్నారు.పథకాలు లబ్ది పొందాలి అంటే పంట నమోదే ప్రామాణికం అన్నారు. రైతులకు సస్యరక్షణ నివారణ మందులు వేపనూనె, ఇతరత్రా క్రిమిసంహారక మందులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. కొలవలి,పెనీకలపాడు 2 రైతు సేవా కేంద్రాల్లో యూరియా అందుబాటులో ఉంది అన్నారు. తదుపరి గ్రామంలో సాగు చేసిన మినుము పంటను పరిశీలించి రైతులకు తగు సూచనలు సలహాలు అందించారు. ఆండ్రాయిడ్ మొబైల్ ఉన్న రైతులు తమ మొబైల్ లో ఎపి ఎయిమ్స్ యాప్ డౌన్లోడ్ చేసుకొని వ్యవసాయ శాఖ ద్వారా అమలుచేసే పలు పథకాల సమాచారం, చీడ పీడలు గురించి తెలుసుకోవచ్చున అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతు వి ఏ ఏ రెడ్డి, భాష, పక ృతి వ్యవసాయ సిబ్బంది లక్ష్మీదేవి, ఇతర రైతులు పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న మండల వ్యవసాయ అధికారి మారెడ్డి వెంకట కృష్ణారెడ్డి



వేల్పుచర్ల గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహిస్తున్న మండల వ్యవసాయ అధికారి మారెడ్డి వెంకట కృష్ణారెడ్డి

## జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

*డీసీసీబీ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి*

**బద్వేల్ (తెలుగోడు) డిసెంబర్ 31:**

ఉమ్మడి కడప జిల్లా డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి ఉమ్మడి కడప జిల్లా లోని అన్ని నియోజకవర్గాల ప్రజలకు మరియు ప్రత్యేకంగా బద్వేల్ నియోజకవర్గం ప్రజలకు తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులకు, మిత్రులకు శ్రేయోభిలాషులకు, కార్యకర్తలకు బుధవారం బద్వేల్ పట్టణం ఎన్జీవో కాలనీ మంచూరు నూతన పార్టీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. 2026ప్రజల ఆనందాల సంవత్సరం కావాలని, ప్రతి ఇంటా నూతన సంవత్సరంలో సుఖ సంతోషాలు వెల్లివిరియాలని, సంపద, సమ ృద్ధి కలుగాలని మంచూరు సూర్యనారాయణ రెడ్డి ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో సంవత్సరకాలంలో ఎన్నో అభివ ృద్ధి కార్యక్రమాలను చేపట్టి నూతన సంవత్సరంలో మరిన్ని అభివ ృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టే విధంగా క ృషి చేస్తానని, నూతన సంవత్సరంలో బద్వేల్ నియోజకవర్గ ప్రజలు ఆశీస్సులు దీవెనలు అందిస్తారని ఆశిస్తూ మంచూరు సూర్యనారాయణ రెడ్డి నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## జెడ్పిటిసి అనంతరాజు జన్మదిన వేడుకలు విజయవంతం చేయండి

*మండల పార్టీ కన్వీనర్ నరసింహారెడ్డి .. సీనియర్ నాయకులు ఎరగుంటేశ్వర ..*

**రోళ్ల(తెలుగోడు) డిసెంబర్ 31:**


మండల సీనియర్ వైకాపా నాయకులు జడ్పీటీసీ అనంతరాజు జన్మదిన వేడుకలను గురువారం మండలకేంద్రంలో పెద్ద ఎత్తున జరపడం జరుగుతుందని అధిక సంఖ్యలో నాయకులు కార్యకర్తలు అభిమానులు హాజరై విజయవంతం చేయాలని మండల పార్టీ కన్వీనర్ నరసింహారెడ్డి సీనియర్ నాయకులు ఎరగుంటేశ్వర తెలిపారు. ప్రతి ఏటా జనవరి ఒకటినా జడ్పీటీసీ అనంతరాజు జన్మదిన వేడుకలను రోళ్ల అభిమానుల నడుమ జరుపుకోవడం షరమాములే. ఇందులో భాగంగా జడ్పీటీసీ అనంతరాజు జన్మదిన వేడుకలకు సంబందించిన ఏర్పాట్లు చేశారు. నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలపడం తోపాటు జన్మదిన వేడుకలు సందర్భంగా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు.

## మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

*మండల సీనియర్ నాయకులు నందగోపాల్ రెడ్డి.. మాజీ మండల పార్టీ అధ్యక్షుడు అమర్నాథ్ రెడ్డి.. మాజీ ఎన్జీవో సంఘ అధ్యక్షుడు సాంబశివారెడ్డి.*




**అట్లూరు (తెలుగోడు) డిసెంబర్ 31:**
నూతన సంవత్సరం సరికొత్త ఆనందాలను, అంతులేని ఐశ్వర్యాలను, సుఖసంతోషాలను, ఆయురారోగ్యాలను ప్రసాదించాలని ఆ దేవుడిని ప్రార్థిస్తున్నామని అట్లూరు మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బోవిళ్ళ . నందగోపాల్ రెడ్డి, మాజీ మండల తెలుగుదేశం పార్టీ నాయకులు బోవిళ్ళ .అమర్ నాథ్ రెడ్డి, మాజీ ఎన్జీవో సంఘం అధ్యక్షులు పొన్నవోలు.సాంబశివారెడ్డి లు తెలిపారు. బుధవారం వారు అట్లూరు మండల ప్రజలకు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పారు. ఈ సందర్భంగా వారు వేర్వేరు ప్రకటనల్లో శుభాకాంక్షలు తెలిపారు. యువత నూతన సంవత్సర సంబరాల్లో సంయమనం పాటించాలని, వేగంగా బైకు నడపడం వంటి చర్యలకు దూరంగా ఉండాలని నందగోపాల్ రెడ్డి, అమర్నాథ్ రెడ్డి, సాంబశివారెడ్డి సూచించారు.



## రంగనాయక స్వామి వనంలో పోటెత్తిన భక్తులు

**ముద్దనూరు (తెలుగోడు) డిసెంబర్ 31:**
స్థానిక రంగనాయక స్వామి వనంలో మంగళవారం వైకుంఠ ఏకాదశి పండుగను పురస్కరించుకొని రంగనాయక స్వామిని దర్శించుకోవడానికి బుధవారం కూడా భక్తులు కాయ కర్పూరలతో వెల్లువలా కదలివచ్చారు. ఉదయం నుండి భక్తులుస్వామిని భక్తిశ్రద్ధలతో పూజించి వారి భర్తను చాటుకున్నారు. అనంతరం ఆలయ నిర్వాహకులు భక్తులకు మధ్యాహ్నం భోజన కార్యక్రమాలు ఏర్పాటు చేసి దర్శనానికి వచ్చిన భక్తులను సంతృప్తిపరిచారు.


ఆలయ ప్రాంగణంలో భక్తులు


రంగనాయక స్వామిని దర్శించుకుంటున్న భక్తులు

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ

### పాల్గొన్న యువనేత మారినేని రామకృష్ణ..

**ఉదయగిరి (తెలుగోడు), డిసెంబర్ 31:**
ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారధ్యంలోని కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమం ఒకరోజు ముందే ప్రభుత్వం ఆదేశాల మేరకు నిర్వహించారు. ఈ కార్యక్రమం స్థానిక శాసనసభ్యులు కాకర్ల సురేష్ నేత ృత్వంలో ప్రతి గ్రామంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నేతల ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో స్థానిక యువనేత మార్నేని రామక ృష? తన స్వగ్రామంలో స్థానిక సచివాలయ సిబ్బంది నేత ృత్వంలో ముఖ్యఅతిథిగా పాల్గొని లబ్ధిదారులకు పెన్షన్ నగదు పంపిణీ చేశారు. ఈ సందరరేగా యువ నేత మారినేని రామక ృష? మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రతి అవ్వకు తాతకు దివ్యాంగులకు వితంతువులకు వివిధ అనారోగ్య సమస్యలు తో బాధపడుతూ మంచం మీద ఉన్నటువంటి వారికి రాష్ట్ర ప్రభుత్వం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ నగదు అందించి ఎంతోమంది ప్రజలను ఆదుకుంటుందని అన్నారు. ప్రతి అవ్వ తాత ఒంటరి మహిళలకు, వితంతులకు, వ ృద్ధులకు అనేక మంది లబ్ధిదారులకు జీవితంలో భరోసాగా నిలుస్తున్నటువంటి ఏకైక పథకం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది ఏఎన్ఎం స్టెల్లా లబ్ధిదారులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


పెన్షన్ అందిస్తున్న యువనేత మారినేని రామకృష్ణ


పెన్షన్ అందిస్తున్న యువనేత మారినేని రామకృష్ణ

# ఆకట్టుకున్న 2026 స్వాగత సైకత శిల్పం

**ఎల్ఎన్ పేట (తెలుగోడు), డిసెంబర్ 31:**
కొమనాపల్లి వంతెన సమీపంలో వంశధార నదీ తీరాన వేసిన నూతన సంవత్సర 2026 శు భాకాంక్షలు స్వాగత సైకత శిల్పం చూపరులనుఆకట్టుకుంటుంది.లక్ష్మీనర్సుపేట మండలం సిద్ధాంతం గ్రామానికి చెందిన సైకత శిల్పి బూర. సాయిరాజ్ ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ సైకత శిల్పం ఏర్పాటు చేశారు




సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్

# విద్యార్థి దశలోనే అత్యున్నత స్థాయికి ఎదగాలి

### ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ కంచర శ్రీకాంత్ ..

**రామకుప్పం (తెలుగోడు), డిసెంబర్ 31:**
సమాజంలో ప్రశాంతమైన జీవితాలు కొనసాగాలంటే విద్యార్థి దశలోనే అత్యున్నత స్థాయికి ఎదగాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. బుధవారం మండలంలోని బల్ల జడ్పీ హైస్కూల్ లో విలువల బడి కార్యక్రమం నిర్వహించి ప్రారంభించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో విద్యతో పాటు నైతిక విలువలు, సామాజిక బాధ్యతను అలవర్చుకోవాల్సిన బాధ్యత ప్రతి విద్యార్థికి, పౌరులకు ఉండాలన్నారు. పాఠశాలలో ప్రతిరోజు సాయంత్రం ఐదు గంటల నుంచి ఏడు గంటల వరకు విలువలబడి ఉంటుందన్నారు. దీంతో తల్లితండ్రులు సహకరించి తమ పిల్లలను సమాజంలో మంచి ఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు అవకాశం ఉంటుందన్నారు. అనంతరం పాఠశాలలోని ఆవరణలో మొక్కలు నాటి పర్యావరణాన్ని పెంపొందించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నేతలు మునస్వామి నారాయణ చారి, టిడిపి అధ్యక్ష, మాజీ అధ్యక్షులు వెంకటరమణ,ఆనంద రెడ్డి, కామరాజు నాయక్,నేతలు రామ్మూర్తి, గుర్రప్ప, వెంకట్రామ గౌడు ,నాగభూషణం, జయశంకర్, విశ్వనాథ్, రఫీ, ఆదిల్, బాలక ృష?, భద్రాచలం, క ృషా?రెడ్డి, మునేంద్ర నాయక్, నారాయణప్ప, పాఠశాల సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ

**రామకుప్పం (తెలుగోడు), డిసెంబర్ 31:**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతినెల అందిస్తున్న ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను అధికారులు, ప్రజాప్రతినిధులు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. బుధవారం మండలంలోని 23 పంచాయతీల్లో ఉదయం 6 గంటల నుంచి వ ృద్ధాప్య, వితంతువులు, వికలాంగులు, డయాలసిస్ తదితరులు 4 వేల నుంచి 15 వేల వరకు రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నేతలు మునస్వామి, నారాయణ చారి, టిడిపి మండల అధ్యక్ష, మాజీ అధ్యక్షులు వెంకటరమణ, ఆనంద రెడ్డి, ఆంజనేయ రెడ్డి, కామరాజు నాయక్,సీతాపతి, రామ్మూర్తి చలపతి, చిన్న క ృష?, క ృష? నాయక్, గుర్రప్ప, వెంకట్రామ గౌడు, విశ్వనాథ్,మహమ్మద్ రఫీ జయశంకర్, వెంకటాచలం, సత్తి, శంకరాచలం, అవినాష్ రెడ్డి,క ృషా?రెడ్డి, బాలరాజు, అల్లిశీన, సుబ్రి, మంజునాథ్,ఆదిల్, సురేష్,అమర్, చాంద్ బాషా, నిసార్ పాల్గొన్నారు.


ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను అందజేస్తున్న వెంకటరమణ

# లోటుబడ్జెట్‌ను అధిగమించి అభివృద్ధి వైపు రాష్ట్రం అడుగులు

### నియోజకవర్గ వ్యాప్తంగా 39,665 పెన్షన్లు పంపిణీ..
### రూ. రెండు కోట్లతో 39 వేల కుటుంబాలకు లబ్ధి..
### తక్కెళ్ళపాడు ఎస్సీ కాలనీ పింఛన్ల పంపిణీ..
### ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్..

**ఉదయగిరి (తెలుగోడు), డిసెంబర్ 31:**
గత వైసీపీ ప్రభుత్వంలో అస్తవ్యస్తంగా తయారైన పాలనను గాడిలో పెట్టి అదోగతిని అధిగమించి సంక్షేమ అభివ ృద్ధి వైపు చంద్రన్న పాలన కొనసాగుతుందని ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ తెలిపారు. బుధవారం నాడు వింజమూరు మండలం ఊటుకూరు పంచాయతీ తక్కెళ్ళపాడు ఎస్సీ కాలనీలో జరిగిన పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పాల్గొన్నారు. పెన్షన్ దార్ల ఇంటి వద్దకు వెళ్లి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకుని ఆయన చేతుల మీదుగా పింఛన్లను పంపిణీ చేశారు. అదేవిధంగా గ్రామంలో 370 మీటర్ల సిసి రోడ్ అవసరముందని గ్రామస్తులు తెలియపరచగా రోడ్డుకు ఆమోదం తెలిపి, అధికారులతో మాట్లాడి రోడ్డును మంజూరు చేయించారు. అదేవిధంగా నీటి సమస్య వివరించగా సంబంధిత అధికారులకు సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. నియోజకవర్గ వ్యాప్తంగా 13 వేలకు పైగా ఇళ్ల నిర్మాణం పూర్తి చేయడమే లక్ష్యంగా పర్యేక్షణ జరుగుతున్నట్లు తెలిపారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,మంత్రి నారా


పెన్షన్ అందిస్తున్న శాసనసభ్యులు కాకర్ల సురేష్


పెన్షన్ అందిస్తున్న శాసనసభ్యులు కాకర్ల సురేష్

లోకేష్,సారథ్యంలో రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని తెలిపారు. విశాఖ పట్టణానికి గూగుల్ డేటా సెంటర్ రావడం మన రాష్ట్ర అద ృష్టం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు పింఛన్లు పంపిణీ కార్యక్రమం వేగవంతంగా జరుగుతుందని అందులో నేను కూడా పాలు పంచుకోవడం ఆనందంగా ఉందన్నారు. నియోజకవర్గంలో పారిశ్రామిక రంగాన్ని అభివ ృద్ధి చేసి ఉపాధి కల్పనకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. అందులో తొలి అడుగు పడిందని దీని తర్వాత మరిన్ని అడుగులు పడతాయన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా 39,665 పెన్షన్లు పంపిణీ జరుగుతుందన్నారు. ప్రతి నెల సుమారు రెండు కోట్ల రూపాయలు ప్రభుత్వం ద్వారా 39 వేల కుటుంబాలకు లబ్ధి చేకూర్తుందన్నారు. ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ఒకటిన్నర సంవత్సరం కాలంలో చంద్రన్న పాలన సూపర్ సిక్స్ పథకాలతో సూపర్ సక్సెస్ అయిందన్నారు.

నూతన సంవత్సర వేడుకలను శాంతియుతంగా జరుపుకోవాలని, వేడుక సంతోషాన్ని ఇవ్వాలే గాని, సమస్యలు రాకూడదని, ఆ విధంగా అందరం ముందుకు నడవాలని,భోగి,సంక్రాంతి, కనుమ పండుగ సుఖ సంతోషాలు భోగభాగ్యాలను ఇవ్వాలని మనసారా కోరుకుంటూ నూతన సంవత్సరం, సంక్రాంతి శుభాకాంక్షలు నియోజకవర్గ ప్రజలకు నాయకులకు అధికారులకు ఎమ్మెల్యే చేరుకున్న ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌ను గ్రామ నాయకులు జనసేన నాయకులు శాలువాలుతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గూడా నర్సారెడ్డి, ఎంపీపీ ఆనంగి రమణయ్య, క్లస్టర్ ఇంచార్జ్, చేబ్రోలు వసంతరావు, కో క్లస్టర్, పాములపాటి మాల్యాద్రి, సొసైటీ డైరెక్టర్ కోడూరు నాగిరెడ్డి, సీనియర్ నాయకులు, ఏగినేని శ్రీనివాసులు నాయుడు, కొండపల్లి వెంకటేశ్వర్లు నాయుడు, దుద్దుగుంట శ్రీనివాసులు రెడ్డి, గ్రామ నాయకులు, నాగభూషణం, అంకి పెద్దయ్య, నాగేశ్వరావు, ఎంపీడీవో శ్రీనివాసులు రెడ్డి, ఈఓపిఆర్డి కొప్పర్తి రామారావు, పంచాయతీ సెక్రెటరీ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ భరోసా పెనన్లు పంపిణీ

### మాజీ జెడ్పిటిసి దామా మహేశ్వరరావు.. టెలికాం డైరెక్టర్ అనూష..

**ఉదయగిరి (తెలుగోడు), డిసెంబర్ 31:**
కొండాపురం మండలంలోని పలు గ్రామాల్లో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి సభ్యులు దామా మహేశ్వర రావు, టెలికాం డైరెక్టర్ తాటికొండ అనూష విస్త ృతంగా పాల్గొని ఇరువురు చేతుల మీదుగా పెన్షన్ నగదు లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందరరేగా మాజీ జడ్పిటిసి సభ్యులు దామా మహేశ్వర రావు, టెలికాం డైరెక్టర్ తాటికొండ అనూష మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం అనంతరం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ నగదు వెయ్యి రూపాయలు పెంచి 4000 రూపాయలు రాష్ట్ర ప్రజలకు కానుకగా అందజేశారు. పేదవారి జీవితాలలో వెలుగులు నింపాలని ఆశయంతో రాష్ట్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న ఆయనకున్న అపార అనుభవంతో ప్రతి అవ్వా తాత జీవితాల్లో చిరునవ్వు చూడాలని అలాగే వారి కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించాలని ప్రతి పెన్షన్ లబ్ధిదారునికి పెంచిన నగదు తో పాటు వివిధ పెన్షన్ వర్గాల వారికి ముఖ్యంగా దివ్యాంగులకు 6000 రూపాయలు అనారోగ్య బాధితులకు పదివేల రూపాయలు అలాగే కళాకారులకు వితంతువులకు ఒంటరి మహిళలకు అత్యధిక పెన్షన్ నగదు అందిస్తున్నటువంటి ఏకైక ప్రభుత్వం తెలుగుదేశం పార్టీ ప్రభుత్వమని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు


పెన్షన్ అందిస్తున్న మాజీ జెడ్పిటిసి దామా మహేశ్వరరావు, టెలికాం డైరెక్టర్ అనూష



పెన్షన్ అందిస్తున్న మాజీ జెడ్పిటిసి దామా మహేశ్వరరావు, టెలికాం డైరెక్టర్ అనూష

నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం సారాజ్యంలో రాష్ట్రం అన్ని రంగాలలో అభివ ృద్ధి చెందుతుందని నూతన పరిశ్రమలో రాష్ట్రానికి తరలిరావడం ద్వారా నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడం, రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో ఎంఎస్ఎమ్ఈ పార్కుల ద్వారా నూతన పరిశ్రమలో ఏర్పాటు, మెగా డీఎస్సీ ద్వారా 16 వేల ఉద్యోగాలు, కానిస్టేబుల్ నూతన నియమకాలు వంటి అనేక విధాలుగా నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్న ఏకైక నాయకులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని కొనియాడారు. అలాగే నియోజకవర్గంలో అహర్నిశలు నియోజకవర్గ అభివ ృద్ధి లక్ష్యంగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ అనునిత్యం పరితపిస్తున్నారని అన్నారు. తెలుగుదేశం పార్టీ చరిత్రలోనే నియోజకవర్గంలో అత్యధిక మెజారిటీతో మొట్టమొదటిసారి ఎన్నికైనటువంటి ఏకైక ఎమ్మెల్యే కాకర్ల సురేష్ అని అన్నారు. కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఎంతో మంది నిరుపేదలకు అభాగ్యులకు అండగా నిలిచి నియోజకవర్గ ప్రజల్లో చిరస్థాయిగా నిలిచినటువంటి వ్యక్తి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ అని తెలిపారు. ప్రభుత్వం ఏర్పడి 18 నెలల్లోనే నియోజకవర్గంలో అన్ని రంగాలలో దాదాపుగా 300 కోట్ల రూపాయల పైచిలుక నిధులతో నియోజకవర్గాన్ని అభివ ృద్ధి పరిచినటువంటి ఏకైక నాయకులు ఎమ్మెల్యే కాకర్ల సురేష్ అని అన్నారు. భవిష్యత్తులో నియోజకవర్గంలో నూతన పరిశ్రమల ఏర్పాటు, అన్ని రంగాల్లో నియోజకవర్గ అభివ ృద్ధి చేయాలని అనునిత్యం క ృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన సంవత్సర శుభాకాంక్షలు

### మాజీ జెడ్పిటిసి సభ్యులు దామా మహేశ్వరరావు ..

**ఉదయగిరి (తెలుగోడు), డిసెంబర్ 31:**
ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్, నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, నియోజకవర్గం లోని ప్రజలకు,నాయకులకు, కార్యకర్తలకు, కుటుంబ సభ్యులకు, శ్రేయోభిలాషులకు, మిత్రులకు,అధికారులకు ప్రతి ఒక్కరికి కొండాపురం మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ జెడ్పిటిసి సభ్యులు దామా మహేశ్వరరావు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన సంవత్సరంలో అందరికీ మంచి జరగాలని అలాగే ప్రతి ఒక్కరికి ప్రభుత్వం ద్వారా సంక్షేమ కార్యక్రమాలు అంది ప్రజలు ఆర్థికంగా అభివ ృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ప్రజలకు సంక్షేమం అందించే విషయంలో ప్రభుత్వ ఆశయాలను అనుగుణంగా అధికారులు సహాయ సహకారాలు అందించి ప్రజలు మన్నలు పొందే విధంగా క ృషి చేయాలని కోరారు. నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరికి నూతన వెలుగులతో ఆయురారోగ్యాలతో ఆ దేవుని ఆశీస్సులతో అందరికీ మంచి జరగాలని ఆకాంక్షించారు.



# పక్షవాతంతో మంచానికే పరిమితమైన వెంకట రమణయ్య

### పరామర్శించి భరోసా కల్పించిన ఎమ్మెల్యే కాకర్ల

**ఉదయగిరి (తెలుగోడు), డిసెంబర్ 31:**
సీతారామపురం మండలం సింగారెడ్డిపల్లి గ్రామానికి చెందిన మతకాల వెంకటరమణయ్య బ్రెయిన్ స్ట్రోక్ కారణంగా శరీరమంతా పక్షవాతానికి గురై ప్రస్తుతం మంచానికే పరిమితమై తీవ్ర అనారోగ్య పరిస్థితుల్లో ఉన్న విషయం సీతారామపురం మండల కన్వీనర్ చింతల శ్రీనివాసులు ద్వారా ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ తెలియపరచగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మానవతా ద ృక్పథంతో వారి స్వగ ృహానికి వెళ్లి పరామర్శించారు. ఈ సందరరేగా ఎమ్మెల్యే కాకర్ల చేతుల మీదుగా కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ తరఫున బాధిత కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయంగా రూ.5,000 నగదు అందజేశారు. అనంతరం బాధితుని కుటుంబ సభ్యులతో మాట్లాడిన ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ప్రభుత్వం తరఫున అందవలసిన ప్రతి సంక్షేమ పథకం అర్హత ప్రకారం అందేలా చూస్తానని భరోసా కల్పించారు.అలాగే వెంకటరమణయ్య పెన్షన్ మంజూరు చేయించి, కుటుంబానికి ఆర్థిక భద్రత కల్పించేలా అవసరమైన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల కన్వీనర్ చెన్నకేశవులు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


వెంకట రమణయ్యను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే కాకర్ల

# అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు

### యువనేత మారినేని రామకృష్ణ..

**ఉదయగిరి (తెలుగోడు), డిసెంబర్ 31:**
వరికుంటపాడు మండల తెలుగుదేశం పార్టీ యువ నాయకులు మాజీ మండల తెలుగు యువత ప్రచార కార్యదర్శి మారినేని రామకృష్ణ ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌కు, శ్రేయోభిలాషులకు మిత్రులకు అధికారులకు ప్రతి ఒక్కరికి నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలియజేశారు.



నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరికి ఆ దేవుని ఆశీస్సులతో పాడిపంటలతో ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఆనందంగా ఉండాలని కోరుకున్నారు.

# ప్రాథమిక లక్షణాల గుర్తింపుతో క్యాన్సర్ నిర్ధారణ

### మహాత్మా గాంధీ ఆసుపత్రి వైద్యాధికారి గౌతమ్ ..

**హిరమండలం (తెలుగోడు) డిసెంబర్ 31:**
హిరమండలం సమీపం లోని గొట్టా బ్యారేజి ప్రాజెక్టు ప్రక్కన తోట లో బుధవారం కమ్యూనిటీ పారామెడికల్ వెలేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, విశాఖపట్నం చెందిన మహాత్మా గాంధీ క్యాన్సర్ ఆసుపత్రి సహకారం తో,హిరమండలం ఏరియా కమిటీ అధ్యక్షుడు విష? ప్రసాద పండా అధ్యక్షతన లక్ష్మీనర్సుపేట హిరమండలం,సరుబుజ్జిలి మండలాలు గ్రామీణ వైద్యులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందరరేగా మహాత్మా గాంధీ ఆసుపత్రి వైద్యాధికారి గౌతమ్ క్యాన్సర్ వ్యాధి లక్షణాలు, వాటిని గుర్తించి తీసుకోవలసిన వైద్య సేవలు తెలిపారు. ప్రాథమిక లక్షణాల గుర్తింపుతో క్యాన్సర్ నిర్ధారణలో మెరుగైన వైద్యసేవలు అందించడానికి గ్రామీణ వైద్యులు చర్యలు తీసుకోవాలన్నారు.జిల్లా అధ్యక్షుడు కూర్మారావు మాట్లాడుతూ మారు మూల గ్రామాల్లో ప్రజలకు సైతం గ్రామీణ వైద్యులు అందుబాటులో ఉంటూ సేవలు అందిస్తున్నారని.హిరమండలం ఏరియా కమిటీ అధ్యక్షుడు విష? ప్రసాద్ పండా మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామీణ వైద్యులు సమస్యలు పరిష్కారించాలంటే ఇ కోరారు. ఈ కార్యక్రమం లో జిల్లా సెక్రటరీ యాదవ్, ఉపాద్యాక్షుడు రమేష్ , ట్రెజర్ రాజు, హిరమండలం ఏరియా కమిటీ ఉపాద్యాక్షుడు గౌరీశంకర్ , కార్యదర్శి సీపాన రామ చంద్ర మూర్తి, సంయుక్త కార్యదర్శి దొర బాబు, పాల్గొన్నారు..




సమావేశంలో మాట్లాడుతున్న మహాత్మా గాంధీ క్యాన్సర్ ఆసుపత్రి వైద్యాధికారి గౌతమ్, గ్రామీణ వైద్యులు జిల్లా అధ్యక్షుడు కూర్మారావు, హిరమండలం ఏరియా కమిటీ అధ్యక్షుడు విష్ణుప్రసాద్ పండా

# కలేకుర్తిలో పౌరహక్కుల దినోత్సవంపై అవగాహన

**కనేకల్ (తెలుగోడు), డిసెంబర్ 31:** మండల పరిధిలోని కలేకుర్తి గ్రామంలో బుధవారం పౌర హక్కుల దినోత్సవం సందరరేగా రెవెన్యూ శాఖ అధికారులు డిప్యూటీ తాసిల్దార్ విశ్వనాథ్ వీఆర్వో కరణం పవన్ ప్రజలకు అవగాహన కల్పించారు. కలేకుర్తి గ్రామంలో ఎస్సీ కాలనీ లో నిర్వహించిన పౌర హక్కుల దినోత్సవం సందరరేగా ఎస్సీ, ఎస్టీలకు భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను వారు పొందవలసిన పరిరక్షణ గురించి అవగాహన కల్పించారు. మీకు ఏదైనా లీగల్ సమస్యలు ఉంటే అధికారులు ద ృష్టికి తీసుకువచ్చిన వారికి న్యాయం చేసే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. వెనుకబడిన వర్గాలకు రాజ్యాంగ స ృష్టికర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాబోవు రోజుల్లో అనగా రిన వర్గాలకు అన్యాయం జరగకుండా ముందస్తు జాగ్రత్తగా నే ఈ హక్కులు కల్పించారన్నారు. కాబట్టి ఈ హక్కులను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.



ఎస్సీ ఎస్టీలకు పౌర హక్కుల గురించి వివరిస్తున్న డిప్యూటీ తహసీల్దార్ విశ్వనాథ్

## సాలమ్మకు ఆర్థిక సహాయం

### ఎమ్మెల్యే కాకర్ల ..

**ఉదయగిరి (తెలుగోడు), డిసెంబర్ 31:** సీతారామపురం మండలం, సింగారెడ్డిపల్లి గ్రామానికి చెందిన ముంత.సాలమ్మ పక్షవాతానికి గురై ప్రస్తుతం మంచానికే పరిమితమై తీవ్ర అనారోగ్య పరిస్థితుల్లో ఉన్న విషయం సీతారామపురం మండల కన్వీనర్ చింతల శ్రీనివాసులు ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ తెలియపరచగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ వారి స్వగ ృహానికి వెళ్లి పరామర్శించి, కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ తరపున బాధిత కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయంగా రూ.25,000/ నగదు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ప్రభుత్వం తరపున అందవలసిన ప్రతి సంక్షేమ పథకం అర్హత ప్రకారం అందేలా చూస్తానని భరోసా కల్పించి, సాలమ్మకు పెన్షన్ మంజూరు చేయించి, కుటుంబానికి ఆర్థిక భద్రత కల్పించేలా అవసరమైన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల కన్వీనర్ చెన్నకేశవులు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



సాలమ్మను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే కాకర్ల



పదవీ విరమణ చేసిన ఎస్సై రమణయ్యను సన్మానిస్తున్న ఎంపీటీసీ వెంకటనాయుడు, వెంకటరమణయ్యకు సన్మానం చేస్తున్న వైసీపీ నాయకుడు బాల రమేష్ బాబు

# సమాజ సేవే పోలీసుల ప్రథమ కర్తవ్యం

## ఎస్సై రమణయ్య పదవీ విరమణ కానిస్టేబుల్ నుంచి ఏఎస్ఐగా సేవలందించిన రమణయ్య .. ఏ.ఎస్.పి రోహిత్ కుమార్ చౌదరి

**యాడికి (తెలుగోడు), డిసెంబర్ 31:** యాడికి పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్సై రమణయ్య పదవీ విరమణ కార్యక్రమం బుధవారం యాడికి సీఐ శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తాడిపత్రి ఏఎస్పి రోహిత్ కుమార్ చౌదరి హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు, నాయకులు, సిబ్బంది రమణయ్య సేవలను కొనియాడారు. అనంతరం ముఖ్యఅతిథిగా విచ్చేసిన తాడిపత్రి ఏఎస్పి రోహిత్ కుమార్ చౌదరి మాట్లాడుతూ పోలీస్ అనే పదం సమాజానికి రక్షణ బాధ్యతగా రక్షణ కవచంగా ఉపయోగపడుతుందన్నారు., పోలీస్ విధి నిర్వహణలో భాగంగా తన కుటుంబానికి దూరంగా ఉంటూ సమాజ హితం కోసం 24 గంటలు విధులు నిర్వహిస్తూ , సమాజ శ్రేయస్సే తమ జీవిత ఆశయంగా భావిస్తూ , అటు కుటుంబానికి దూరంగా ఉంటూ ఇటు ప్రజలకు , సమస్యలలో చిక్కుకున్న బాధితులకు దగ్గరగా ఉంటూ విధులు నిర్వహిస్తున్న ప్రతి పోలీసులకు తన సెల్యూట్ అని రోహిత్ కుమార్ చౌదరి కీర్తించారు. తనకంటే వయసులో పెద్దవారైన రమణయ్యను ప్రత్యేకంగా ఆయన అభినందించారు. దాదాపు 42 సంవత్సరాల కాలం సుదీర్ఘమైనదని ఆ అంతకాలం పాటు అటు కుటుంబ సభ్యులకు ఇటు సమాజానికి ఎటువంటి సమస్యలు తలెత్తకుండా బాధ్యతలు నిర్వర్తించడం చాలా గొప్ప విషయమని ఆయన తెలిపారు. ఆ కాలంలో ఫ్యాక్షన్ విపరీతంగా ఉండేదని , ఒకవైపు నాయకులను ఇటువైపు అధికారులను బ్యాలెన్స్ చేస్తూ కత్తి మీద సాములా ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తించడం చాలా గొప్ప విషయమని , అప్పట్లో ఆ బాధ్యతలు నిర్వహించిన రమణయ్యకే చెల్లుతుందని పలువురు కొనియాడారు. తాడిపత్రి సబ్ డివిజన్ పరిధిలో దాదాపు 30 సంవత్సరాలపాటు కానిస్టేబుల్ గా ఏఎస్ఐగా ఎస్సైగా బాధ్యతలు నిర్వహించిన రమణయ్య ను పలువురు వక్తలు ఆయన చేసిన సేవలను కొనియాడారు. చివరకు యాడికి పోలీస్ స్టేషన్ లో పదవి విరమణ చేశారు. ఎస్సై వెంకట రమణయ్య కు పోలీస్ అధికారులు తాడిపత్తి ఏఎస్పీ రోహిత్ కుమార్ చౌదరి. యాడికి సీఐ శ్రీనివాసులో పెద్దవడుగూరు ఎస్సై ఆంజనేయులు లో పెద్ద పప్పురు ఎస్సై చంద్రశేఖర్ రెడ్డి. ఏఎస్సైలు విజయ్ గౌరీ వెంకటేష్. హెడ్ కానిస్టేబులు రాజశేఖర్ రెడ్డి. శివ గౌడ్ తోపాటు పోలీస్ సిబ్బంది పూలమాలలతో సత్కరించి వీడ్కోలు పలికారు. అలాగే వైసిపి నాయకులు బాల రమేష్ బాబు. రోషి రెడ్డి. ఎంపీటీసీ వెంకట నాయుడు. టిడిపి మండల కన్వీనర్ దడియాల ఆదినారాయణ యాదవ్, ఎమ్మార్పీఎస్ నాయకులు పుల్లయ్య. నరసింహులు సూరి పాల్గొన్నారు.



ఎస్సై వెంకటరమణ పదవి విరమణ సమావేశంలో మాట్లాడుతున్న ఏ తాడపత్రి ఏఎస్పీ రోహిత్ కుమార్ చౌదరి



ఎస్ఐ వెంకటరమణను సన్మానిస్తున్న ఏ ఎస్ పి రోహిత్ కుమార్ చౌదరి, పోలీస్ అధికారులు
ఎస్సై వెంకటరమణయ్యను సన్మానిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు



కుటుంబ సభ్యులతో హాజరైన మునిసిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి

# జేసీ కుటుంబం న్యూఇయర్ సంబరాలు


**తాడిపత్రి (తెలుగోడు), డిసెంబర్ 31:** పెన్నా నది పరివాహక ప్రాంతంలోని పార్కులో బుధవారం రాత్రి జేసీ ఫ్యామిలీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ముందస్తు న్యూఇయర్ వేడుకలు ఉత్సాహంగా ఉల్లాసభరితంగా కొనసాగాయి. న్యూఇయర్ వేడుకల్లో భాగంగా విద్యార్థినిలు, మహిళలు భారీగా హాజరైనారు. పార్కులో న్యూ ఇయర్ వేడుకలకు హాజరైన వారితో కలిసి శాసనసభ్యులు జేసీ అస్మిత్ రెడ్డి న్యూఇయర్ వేడుకలు జరుపుకున్నారు. హ్యాపీ ఈవెంట్స్, హైదరాబాద్ వారిచే సాంస్క ృతిక, న ృత్యకార్యక్రమాలు ఏర్పాటు చేశారు. జేసీ పార్కులో న్యూ ఇయర్ వేడుకల్లో కుటుంబ సభ్యులతో మునిసిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి హాజరైనారు. బెంగుళూరు నుండి రప్పించిన వారితో పార్కులోని వేదికను వివిధ రకాల విద్యుత్ దీపాలతో అలంకరించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘట నలు జరగకుండా పట్టణ పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.



న్యూ ఇయర్ వేడుకలలో పాల్గొన్న ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి

# 2026లో మూడు పువ్వులు ఆరుకాయలుగా విరాజిల్లాలి

### రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కే హరిప్రసాద్ ..



**రోళ్ల (తెలుగోడు), డిసెంబర్ 31:** నూతన ఆంగ్ల సంవత్సరం 2026 సంవత్సరానికి హాయ్ హాయ్ అంటూ ప్రపంచవ్యాప్తంగా స్వాగతం పలుకుతున్నారని, 2025 వ సంవత్సరానికి బాయ్ బాయ్ అంటూ వీడ్కోలు పలుకుతున్నారని రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత లేపాక్షి మండలం చోళ సముద్రం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు హరి ప్రసాద్ చమత్కరించారు. రాబోయే 2026 సంవత్సరంలో ప్రపంచవ్యాప్తంగా మానవతావాదం ముందుకు సాగాలని ప్రతి మనిషిలో మానవత్వం నిండుగా మెండుగా ఉండేలా ఆ దైవం కరుణించాలని హరిప్రసాద్ కోరారు. ఇంకను ప్రపంచ దేశాల మధ్య సామరస్యం సోదర భావం పెంపొందాలని పర్యావరణాన్ని పరిరక్షించాలని ప్రక ృతిని పరవశించేలా చూడాలని రెండు పువ్వులు ఆరుకాయలుగా 2026 నూతన సంవత్సరం వెలుగొందాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత చోళ సముద్రం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు హరిప్రసాద్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ప్రజలకు విద్యార్థిని విద్యార్థులకు ఉపాధ్యాయులకు హరిప్రసాద్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# నదిచాగిలో రీ సర్వేపై గ్రామ సభ

### తహసీల్దారు రజనీకాంత రెడ్డి ..

**కౌతాళం (తెలుగోడు), డిసెంబర్ 31:** మండలంలో నదిచాగి గ్రామంలో త్వరలో చేపట్టనున్న సమగ్ర రీ సర్వే ప్రక్రియపై అవగాహన సదస్సు గ్రామ సభ ద్వారా నిర్వహించడం జరిగింది, గ్రామంలో రోజుకు 35 ఎకరాల ప్రకారంగా 100 రోజుల్లో గ్రామంలో రీ సర్వే రైతుల సహకారంతో పూర్తి చేస్తామని తహసీల్దారు రజనీకాంత రెడ్డి తెలిపారు, రీ సర్వేలో రైతుల పొలాలకు సంబంధించిన నిర్దిష్టమైన హద్దులను చూపుతూ ఇప్పుడున్న సర్వే నంబరు బదులు ప్రత్యేకం నంబర్లను కేటాయించబడుతుందని తెలిపారు,వేదిక పై ఉన్న ఎంపిటిసి లింగన్న గౌడ,నాయకులు పక్కిరయ్య, కబ్బేరు మారెప్ప రీ సర్వేలో రాబోయే పలు సమస్యలను ఎమ్మార్వో ద ృష్టికి తీసుకుపోగా వాటిని పరిగణనలోకి తీసుకుని కచ్చితం సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు, కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్,మండల సర్వేయర్, గ్రామ రెవెన్యూ అధికారులు,నాయకులు రైతులు ,ప్రజలు పాల్గొన్నారు.



రీ సర్వే గ్రామ సభ మాట్లాడుతున్న తాహసిల్దారు రజనీకాంత్

# పెన్షన్లు పంపిణీలో చురుగ్గా పాల్గొన్న టిడిపి నాయకులు

**గుత్తి (తెలుగోడు), డిసెంబర్ 31:** ఎన్. టి.ఆర్ భరోసా పింఛన్ల పంపిణీలో భాగంగా ఒక రోజు ముందు బుధవారం ప్రభుత్వ అధికారులు పలువురు టిడిపి నాయకులు పింఛను పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. మునిసిపాలిటీ పరిధిలో 10వ వార్డు కార్మిక శాఖ బోర్డు ఛైర్మెన్ వెంకటశివుడు యాదవ్ , మునిసిపల్ కమీషనర్ బి.జబ్బార్ మియా చేతుల మీదుగా పింఛను పంపిణీ కార్యక్రమం జరిగింది. కొత్త సంవత్సరాన్ని పురస్కరించుకుని 10వ వార్డులో సచివాలయ సిబ్బంది ద్వారా ఏర్పాటు చేసిన నూతన సంవత్సర వేడుకలను పింఛనుదారుల సమక్షంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నామని పింఛనుదారులు కూటమి ప్రభుత్వానికి క ృతజ్ఞతలు తెలియజేశారు. గుత్తి ఆర్ఎస్లో జరిగిన కార్యక్రమంలో టిడిపి జిల్లా నాయకులు మైనాపురం శ్రీకాంత్ చౌదరి తో పాటు పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు. బసినేపల్లి గ్రామంలో జరిగిన కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు పులికొండ ఆధ్వర్యంలో పెన్షన్ల పంపిణీ చేశారు. బెతపల్లి వెంకన్న పల్లి ధర్మాపురం మాముడూరు తదితర గ్రామాల్లోనూ పెన్షన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. మొత్తం పింఛన్లు 6057 కు గాను 5694 పింఛన్లను 94% పంపిణీ చేసి జిల్లా స్థాయిలో మెరుగైన ప్రోగ్రెస్ సాధించామని కమీషనర్ బి.జబ్బార్ మియా తెలిపారు. 100% పింఛను పంపిణీ పూర్తి చేయుటకు సచివాలయ సిబ్బందికి ఆదేశాలు జారీ చేశామని తెలియజేశారు. పింఛనుదారులు ఎవరైనా ఈరోజు సమయంలో పింఛను అందక మరియు వ్యక్తిగత కారణాల వలన దూర ప్రాంతాల యందు బాటుకుతెరువుకు వెళ్లి వచ్చే వారు పింఛను అందకపోతే 2.1.2026 నాడు సచివాలయ సిబ్బంది తమ ఇంటి వద్దకు వచ్చి పంపిణీ చేస్తారని కమీషనర్ బి.జబ్బార్ మియా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ రాంబాబు , మోడల్ స్కూల్ విద్యా కమిటీ చైర్మన్ పవన్ యాదవ్, టిడిపి యస్.సి సెల్ టౌన్ ప్రెసిడెంట్ కృష్ణ, గోపాల్,టిడిపి నాయకులు సుధాకర్ నాయుడు, బిజెపి జిల్లా నాయకులు తిమ్మారెడ్డి, గుత్తి టౌన్ బిజెపి నాయకులు బాలక ృష?, వి.ఆర్.ఓ నాగరాజు, డి.పి.ఓ నరేష్, మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు. గుత్తి మునిసిపాలిటీ పింఛను దారులందరికి మునిసిపల్ కమీషనర్ బి.జబ్బార్ మియా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.



మున్సిపాలిటీ పరిధిలో వేరువేరు ప్రాంతాల్లో జరిగిన పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి నాయకులు



మున్సిపాలిటీ పరిధిలో వేరువేరు ప్రాంతాల్లో జరిగిన పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి నాయకులు

# ఒకరోజు ముందే నూతన సంవత్సరం

## ఎన్టీఆర్ భరోసా పింఛన్ల లబ్ధిదారుల కళ్లల్లో ఆనందం ఇంటింటికి వెళ్లి పింఛన్ పంపిణీ.. మండల వ్యాప్తంగా 92. 14 శాతం పంపిణి.. టీడీపీ జిల్లా కార్యదర్శి మల్లికార్జున..



ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేస్తున్న ఎంపీడీవో లక్ష్మీనారాయణ

**బెళుగుప్ప (తెలుగోడు), డిసెంబర్ 31:** ఒకరోజు ముందే నూతన సంవత్సరం, ఎన్టీఆర్ భరోసా పింఛన్ల లబ్ధిదారుల కళ్ళల్లో ఆనందం కనిపిస్తోందని టీడీపీ జిల్లా కార్యదర్శి మల్లికార్జున పేర్కొన్నారు. బుధవారం బెళుగుప్ప మండలం పరిధిలోని వివిధ గ్రామాలలో స్థానిక టీడీపీ నాయకులతో కలిసి సంబంధిత అధికారులు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను లబ్ధిదారులకు ఇళ్ల వద్దకు వెళ్లి అందజేశారు. బెళుగుప్పలో టిడిపి జిల్లా కార్యదర్శి మల్లికార్జున, జిల్లా ఉపాధ్యక్షులు పెద్ద తిప్పయ్య, మాజీ ఎంపీటీసీ కంచిరాముడు, ఇతర నాయకులు, నరసాపురం గ్రామంలో టీడీపీ మండల కన్వీనర్ నరసాపురం ప్రసాద్, గ్రామ నాయకులు, ఆవులెన్న గ్రామంలో సర్పంచ్ రామ్మోహన్ చౌదరి, దుద్దేకుంటలో మాజీ వైస్ ఎంపీపీ తిమ్మప్ప, స్థానిక నాయకులు, అధికారులతో కలసి శనివారం ఉదయమే ఎన్టీఆర్ భరోసా పింఛన్ల లబ్ధిదారుల ఇళ్ల వద్ద, పింఛన్లు తీసుకునే వారి జీవితానికి, ఎన్టీఆర్ భరోసా పింఛన్ ఎంతో భరోసా ఇస్తుందన్నారు. కొంతమంది ఇళ్లల్లో పింఛన్ వస్తుందన్న కారణంతో వ ృద్ధులను కుటుంబ సభ్యులు బాగా చూసుకుంటున్నారన్నారు.సీఎం చంద్రబాబు నాయుడు వందేళ్లు చల్లగా ఉండాలంటూ పింఛన్ల లబ్ధిదారులు ఆశీర్వదిస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రజలకు సూపర్ సిక్స్ పథకాలను అందించడం తో పాటు పింఛన్లను టెన్షన్‌గా 1వ తేదీ ఉదయమే లబ్ధిదారులకు అందుతుందన్నారు. మంత్రి పయ్యావుల కేశవ్ సహకారంతో బెళుగుప్ప తో పాటు, వివిధ గ్రామాలలో ఎన్నో అభివ ృద్ధి పనులు జరిగాయని గుర్తు చేస్తున్నారు. ఇంకా మూడున్నర ఏళ్ల కాలంలో మండలంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతాయని ప్రజలకు తెలియజేస్తున్నారు. ఉత్సాహంగా నాయకులు, సంబంధిత అధికారులు ఇంటి వద్దకు వెళ్లి పింఛన్లను అందజేస్తున్నామన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఎన్టీఆర్ భరోసా పింఛన్లను ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. మండల వ్యాప్తంగా 5650 మంది ఎన్టీఆర్ భరోసా పింఛన్ల లబ్ధిదారులు ఉండగా మధ్యాహ్నం 3గంటలకే 5204 మంది లబ్ధిదారులకు పింఛన్లను అందించి 92.14 శాతం నమోదయినట్లు ఎంపీడీవో లక్ష్మీనారాయణ తెలిపారు



బుధవారం ఉదయమే లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను అందిస్తున్న టిడిపి జిల్లా నాయకులు మల్లికార్జున, సర్వేయర్ వినోద్



తగ్గుపర్తిలో పెన్షన్లను లబ్ధిదారులకు అందిస్తున్న టిడిపి నాయకులు రాధాకృష్ణ, వెంకట నాయుడు
రుద్దేకుంటలో పింఛన్ లబ్ధిదారులకు పింఛన్ అందజేస్తున్న మాజీ వైస్ ఎంపీపీ తిమ్మప్ప

## సామాజిక పింఛన్లు పంపిణీ

**అమరాపురం (తెలుగోడు), డిసెంబర్ 31.**

మండల పరిధిలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లను బుధవారం గ్రామ సచివాలయ సిబ్బంది ఇంటింటికి వెళ్లి పంపిణీ చేశారు. వెలుగు ఏ.పీ.ఎం. ముత్యాలప్ప హల్కూర్, ఆలద పల్లి పంచాయతీలోని గ్రామాలలో పర్యవేక్షించినట్లు వారు తెలిపారు. వికలాంగులు, వృద్ధులు, వితంతువులు పంపిణీ చేశారు. నాగోనపల్లి గ్రామంలో సీనియర్ దేశం నాయకుడు కె.ఎన్. సిద్దేశ్వర, బి. హనుమంతరాయ పాల్గొన్నారు. మండలంలో మొత్తం 95% పంపిణీ చేసినట్లు ఎంపీడీవో రామారావు తెలిపారు. మిగిలినవారికి గురు, శుక్రవారం పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.


నాగోనపల్లిలో పింఛన్ల పంపిణీ చేస్తున్న దేశం పార్టీ సీనియర్ నాయకుడు కె.ఎన్. సిద్దేశ్వర, బి. హనుమంతరాయ, సచివాలయ సిబ్బంది


పింఛన్ల పంపిణీని పరిశీలిస్తున్న వెలుగు ఏపీఎం ముత్యాలప్ప

## నెరవేరిన మడకశిర ఆర్డీఓ కార్యాలయం చిరకాల వాంఛ

### ప్రారంభించిన ఎం.ఎస్.రాజు, మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి.. ప్రజలకు మరింత మెరుగ్గా ఆర్డీఓ కార్యాలయం సేవలు. అధికారికంగా నేటి నుండి మొదలైన సేవలు..

**అగళి (తెలుగోడు) డిసెంబర్ 31:**

మడకశిర నియోజకవర్గ ప్రజల చిరకాల వాంఛ తీరింది. ఆర్డీఓ కార్యాలయం చుట్టూ తిరగాలంటే కిలోమీటర్ల మేర ప్రయాణం చేయాల్సిన అవసరం తప్పింది. కేవలం కూతవేటు దూరంలో ఆర్డీఓ కార్యాలయం మడకశిర ప్రజలకు అందుబాటులోకి వచ్చేసింది.దశాబ్దాల తరబడి కలగానే మిగిలిపోయిన ఆర్డీఓ కార్యాలయం నేడు కార్యరూపం దాల్చడంతో మడకశిర ప్రజల కళ్లల్లో ఆనందం నెలకొంది. మడకశిరలో ఏర్పాటు చేసిన ఆర్డీఓ కార్యాలయాన్ని స్థానిక శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యులు, శ్రీ సత్యసాయిజిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు ఎం.ఎస్.రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, జిల్లా జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్,ఆర్డీఓ ఆనంద్ కుమార్, పార్టీ నాయకులు, కార్యకర్తలు,ప్రజలు పెద్దఎత్తున పండుగ వాతావరణంలో ఆర్డీఓ కార్యాలయాన్ని రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. ఆర్డీఓ ఆనంద్ కుమార్ మడకశిర ఆర్డీఓగా నూతన కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు.

ఈ సందర్భంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు మాట్లాడుతూ మడకశిర ప్రజల చిరకాల వాంఛను తీర్చే అద ృష్టం నాకు దక్కడం నా పూర్వజన్మ సుక ృతంగా భావిస్తున్నాను అని అన్నారు.మడకశిరలో గతంలో పనిచేసిన ఎంతో మంది ఎమ్మెల్యేలు ప్రజల ఆశలకు అనుగుణంగా పనిచేయలేదు.ప్రజలను, వారి సమస్యలను గాలికొదిలేసి, కేవలం తమ స్వలాభాలు కోసమే మడకశిరలో పనిచేశారు.నేను ఎమ్మెల్యే అయ్యాక ముఖ్యమంత్రి వర్యులు నారాచంద్రబాబునాయుడు మడకశిరకు వచ్చిన సమయంలో ఇక్కడి ప్రజల సమస్యలను వివరించాను. ముఖ్యమంత్రి మడకశిరకు ఆర్డీఓ కార్యాలయాన్ని ఇస్తానని హామీ ఇచ్చారు. నేడు ఆ హామీని అమలు చేశారు. ఇచ్చిన మాటకు కట్టుబడి మడకశిరకు ఆర్డీఓ కార్యాలయాన్ని ఇచ్చిన ముఖ్యమంత్రిచంద్రబాబు,ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,మంత్రి నారా లోకేష్ మంత్రి మండలికి ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు ప్రత్యేక ధన్యవాదాలు, క ృతజ్ఞతలు తెలిపారు. మడకశిర ప్రజలు తమకు అందుబాటులోకి వచ్చిన ఆర్డీఓ కార్యాలయ సేవలను సద్వినియోగం చేసుకోవాలి అని కోరారు.మడకశిరలో ఈ 18నెలల్లో ఎన్నో అభివ ృద్ధి కార్యక్రమాలు నిర్వహించాం. రహదారులు,సీసీరోడ్లు, డ్రైనేజీల నిర్మాణం, శ్మశాన వాటికలు ఏర్పాటు,ఇళ్ల స్థలాలకు చర్యలు వంటి ఎన్నో అభివ ృద్ధి,సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించాము.ప్రతి శుక్రవారం క్యాంపు కార్యాలయంలో ప్రజాసమస్యల పరిష్కార వేదిక ఏర్పాటు చేసి ప్రజల సమస్యలను అక్కడికక్కడే పరిష్కరిస్తున్నాం. శాఖలకు సంబంధించిన వాటిని సంబంధిత శాఖలకు పంపించి త్వరితగతిన పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటున్నాం.నేటి నుండి ఆర్డీఓ కార్యాలయం కూడా నియోజకవర్గ అభివ ృద్ధిలో కీలక పాత్ర పోషిస్తుంది అదేవిధంగా అందుబాటులో ఉంటుంది అని ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు అన్నారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్రకార్యదర్శి డాక్టర్ శ్రీనివాసమూర్తి,రాష్ట్ర వక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ, మడకశిర మున్సిపల్ చైర్మన్ నరసింహరాజా, మడకశిర నియోజకవర్గం లోని అన్ని మండలాల సింగిల్ విండో అధ్యక్షులు, కన్వీనర్లు,నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు, కార్యకర్తలు రైతులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.


ఆర్డీఓ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి


ఆర్డీవోగా బాధ్యతలు చేపట్టిన ఆనంద్ కుమార్


నూతన ఆర్డీవో కార్యాలయం ప్రారంభోత్సవంలో పాల్గొన్న అధికారులు, నాయకులు, ప్రజలు

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ

### మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు ఎం ఆర్ శివరాములు, శిల్పాకెంచప్ప యాదవ్..

**అగళి (తెలుగోడు), డిసెంబరు 31:**

ఇంటింటికి ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు బుధవారం తెల్లవారుజామునపాల్గొన్నారు. అగళిలో ఎం ఆర్ శివరాములు, శిల్పాకెంచప్పయాదవ్ తన సొంత గ్రామం మధూడి గొల్లహట్టిలో సచివాలయ సిబ్బందితో పాటు పాల్గొని పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు వితంతువులు, వృద్ధులు, దివ్యాంగులకు పెరిగిన పెన్షన్ మొత్తాలు వారి జీవితాలకు ఆసరాగా నిలుస్తున్నాయని అన్నారు. ప్రభుత్వం పేదల సంక్షేమానికి అధిక ప్రాధాన్యతనిస్తూ పెన్షన్ మొత్తాన్ని పెంచడమే కాక అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రతినెల ఒకటో తేదీకి ఒకరోజు ముందు లేదా ఖచ్చితంగా ఒకటో తేదీన సకాలంలో ఠంచనుగా పెన్షన్ పంపిణీ జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు ఎం ఆర్ శివరాములు, శిల్పాకెంచప్ప యాదవ్, పంచాయతి కార్యదర్శి రంగానాథ్, ఆయా గ్రామాల నాయకులు,పెన్షన్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.


అగళిలో పెన్షన్ పంపిణీ చేస్తున్న మార్కెట్ యార్డ్ డైరెక్టర్ ఎంఆర్ శివరాములు


మధూడి గొల్లహట్టిలో పెన్షన్ పంపిణీ చేస్తున్న మార్కెట్ యార్డ్ డైరెక్టర్ శిల్పాకెంచప్ప యాదవ్

## ఒక్క రోజులోనే 95 శాతం పెన్షన్లు పంపిణీ

**అగళి (తెలుగోడు) డిసెంబర్ 31:**

మండల వ్యాప్తంగా ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ బుధవారం గ్రామ సచివాలయ సిబ్బందితో నాయకులు ఇంటింటికి వెళ్లి పంపిణీ చేశారు.అగళిలో జడ్పిటిసి ఉమేష్,మధూడిలో మండల కన్వీనర్ తిప్పేస్వామి,కోడిపల్లి లో సీనియర్ నాయకుడు కే ఎన్ రమేష్, హనుమనపల్లిలో ఎంపీపి రేణుక కామరాజ్, ఇనగలూరులో మాజీ ఎంపీపీ నరసింహప్ప,డొక్కల పల్లిలో సింగల్ విండో అధ్యక్షులు కుమారస్వామి మండల క్లస్టర్ ఇంచార్జ్ శివకుమార్, నరసంబూదిలో మండల తెలుగు యువత అధ్యక్షులు హెచ్ జె గోవిందరాజు, ఇరిగేపల్లి గొల్ల హట్టిలో మండల ప్రధాన కార్యదర్శి విశ్వనాథ్ యాదవ్, ముత్తేపల్లిలో గురునాథ్, హళ్ళికెరలో మండల రైతు సంఘం అధ్యక్షుడు రామన్న, గాయత్రి కాలనీలో సీనియర్ నాయకుడు రాజన్న, ఇరిగేపల్లిలో మాజీ ఎంపీపీ మల్లేష్,యువ నాయకుడు మంజు చరణ్,ఫీల్డ్ అసిస్టెంట్ మంజునాథ్, నందరాజనపల్లి లో వైస్ ఎంపీపీ గాయత్రి హేమంత్ రాజు,మాజీ సర్పంచ్ నింగన్న, రామనపల్లిలో సీనియర్ నాయకులు డాక్టర్ క ృష?ప్ప,పంచాయతీ కమిటీ అధ్యక్షుడు శివన్న,ఆలూడిలో మాస్టర్ నరసింహప్ప, కొమరేపల్లిలో సర్పంచ్ సుజాతరామన్న, కరిదాసనపల్లిలో డీలర్ నాగేంద్ర,ఆర్ జి పల్లి పంచాయతీ లో సర్పంచ్ సన్నమ్మ రంగయ్య,అఖీం సాబ్,చిక్కన్న,సత్రప్ప, రంగనాథ్, భీమరాజు, శివన్న,నాగరాజు,తదితర గ్రామాలలో ఆయా గ్రామాల నాయకులు సచివాలయ సిబ్బందితోపాటు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీలో పాల్గొన్నారు.దివ్యాంగులు,వ ృద్ధులు, వితంతువులు, వివిధ రకాల పెన్షన్లను లబ్ధిదారుల ఇంటింటికి వెళ్లి పంపిణీ చేశారు. ఈ సందరరేగా నాయకులు మాట్లాడుతూ ఒకటో తేదీన పండుగగాని సెలవు రోజులుగానే వస్తే ముందు రోజే పెన్షన్ లబ్ధిదారులను ఆప్యాయంగా పలకరిస్తూ కుటుంబ కష్ట సుఖాలను తెలుసుకొని పెన్షన్ లను పంపిణీ చేశారు. సమస్యలున్న యెడల స్థానిక నాయకుల ద ృష్టికి తీసుకొస్తే అధికారుల ద ృష్టికి అలాగే ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్సీల ద ృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కరిస్తామని తెలియజేశారు.మండలంలో ఒక్క రోజులోనే దాదాపు 95 శాతం పెన్షన్లు పంపిణీ జరిగినట్లు ఎంపీడీవో జి గంగాధర్ తెలిపారు. మిగిలినవారికి గురువారం శుక్రవారం పంపిణీ చేయనున్నట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు,గ్రామ సచివాలయ సిబ్బంది,లబ్ధిదారులు పాల్గొన్నారు.


నందరాజనపల్లిలో టెన్షన్ పంపిణీ చేస్తున్న నాయకులు


ఆర్‌జి పల్లిలో టెన్షన్ పంపిణీలో పాల్గొన్న సర్పంచ్ సన్నమ్మ రంగయ్య, రామనపల్లిలో పెన్షన్ పంపిణీ చేస్తున్న నాయకులు, అగ్రికల్చర్ అసిస్టెంట్ శివకుమార్

## సామాజిక తనిఖీ బృందానికి సహకరించండి

### ఎ పి ఓ ఓబుళప్ప ..

**రోళ్ల, డిసెంబర్ 31 :**


మండలంలో 2024-2025 ఆర్థిక సంవత్సరంలో ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన 1332 పనులకు గాను 6.79 కోట్లు జరిగిన పనులపై సామాజిక తనిఖీ బ ృందం అధ్యాయనం చేస్తుందని వారికి సహకరించి విజయవంతం అయేలా చూడాలని డి ఆర్ పి భగవాన్ ఎపిఓ ఓబుళప్ప తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. మండలములో ఉపాధిహామీ పథకంలో జరిగిన పనులను పరిశీలించడానికి ఉపాధి హామి పథకంలో అనుసంధానించబడిన పలు శాఖల పనులు పరిశీలించడం జరుగుతుందన్నారు. సామాజిక తనిఖీ బ ృందానికి పంచాయతీల వారిగా సిద్ధం చేసిన రికార్డులు అందజేశారు. సామాజిక బ ృందం గ్రామాలకు వెళ్లి క్షేత్ర స్థాయిలోజరిగిన పనులను పరిశీలిస్తారన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే సామాజిక తనిఖీ బ ృందం ద ృష్టికి తీసుకురావాలని తెలిపారు.ఈ సమావేశానికి జె ఇ శ్రీనివాస్ టెక్నికల్ అసిస్టెంట్ లు మారేగౌడ్, స్వాతి, అనిల్,నగేష్, ఫీల్డ్ అసిస్టెంట్ లు ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎ పి ఓ ఓబుళప్ప

## తెలుగోడు క్యాలెండర్ల ఆవిష్కరణ

**అమరాపురం (తెలుగోడు) డిసెంబర్ 31:**

అమరాపురం శ్రీ గణపతి స్వామి దేవాలయంలో తెలుగోడు దినపత్రిక క్యాలెండర్‌ను ప్రధాన అర్చకులు హరీష్ బట్టర్ ప్రత్యేకంగా పూజలు చేసి ఆవిష్కరించారు. శ్రీ సత్య సాయి జిల్లా హిందూపురం పార్లమెంటరీ ఉపాధ్యక్షురాలు రత్నమ్మ నరసింహామూర్తి, మడకశిర బీసీ సెల్ అధ్యక్షుడు మారుతి ప్రసాద్ తెలుగోడు దినపత్రిక క్యాలెండర్‌ను విడుదల చేశారు. నిజాన్ని నిర్భయంగా రాస్తూ ప్రజా సమస్యలను ప్రత్యక్షంగా అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. తెలుగోడు దిన పత్రికను ప్రతి ఒక్కరూ చదువుతూ ఆదరించాలని కోరారు. భవిష్యత్తులో తెలుగోడు దినపత్రిక ప్రజలకు మరింత దగ్గరవ్వాలని, ప్రజల సమస్యలను పత్రికలో రాయాలని కోరారు.


తెలుగోడు క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న అర్చకులు ప్రధాన అర్చకుడు హరీష్ బట్టర్


తెలుగోడు క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న హిందూపురం పార్లమెంటరీ ఉపాధ్యక్షురాలు రత్నమ్మ నరసింహామూర్తి , బీసీ సెల్ అధ్యక్షుడు మారుతి ప్రసాద్


## ఒక రోజు ముందుగానే ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ

**రొళ్ల (తెలుగోడు) డిసెంబర్ 31:**

మండలంలోని అన్ని గ్రామాల్లో ఒక రోజు ముందుగానే పెన్షన్ లను లబ్ధిదారులకు అందించారు. మండలంలోని గ్రామాల్లో బుధవారం మండల టిడిపి నాయకులు వ ృద్యాపు పెన్షన్ లు పంపిణీ చేసారు వన్నార్లహల్లిలో రాష్ట్ర వక్కలిగా సాధికార కన్వీనర్ వి.యం పాండురంగప్ప, పంచాయితీ అధ్యక్షులు నారాయణప్ప, మల్లినమడుగు గ్రామంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ గురుమూర్తి,మారుతీ కాలోని లో తెదేపా మండల కన్వీనర్ జి.కె ఈరన్న,సింగల్ విండో అధ్యక్షులు దాసిరెడ్డి ఏపీఐఐసి రాష్ట్ర డైరెక్టర్ రామకృష్ణ, ఎమ్.రాయపురం గ్రామంలో తెదేపా మండల ప్రధాన కార్యదర్శి ఉగ్రేగౌడు, పంచాయితీ అధ్యక్షులు నారాయణప్ప చెరువు ఆయకట్టు సంఘం అధ్యక్షులు శంకర్ గౌడు,రామక ృష?ప్ప పంచాయితీ ప్రధాన కార్యదర్శి బిళియన్న దాసప్పపాళ్యంలో బి సి సెల్ మండల అధ్యక్షులు దాసప్పపాళ్యం నాగరాజు గొట్టుగురికిలో పంచాయితీ అధ్యక్షులు శ్రీనివాసులు, యూనిట్ ఇంచార్జ్ హేమంత్ కుమార్ వన్నాప్పపాళ్యంలో నియోజకవర్గ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు క ృష?మూర్తి ఎల్ కె పల్లి గ్రామంలో వైస్ సర్పంచ్ రాజు టి.ఎన్.టి.యు.సి పార్లమెంట్ ఉపాధ్యక్షులు బ్యాడగేరి మూర్తి,ఆసుపత్రి కమిటీ సభ్యులు బ్యాడగేరి కాంతరాజు,ఎచ్ ఎం పల్లి లో డీలర్ మూర్తి,పెన్షన్ లు,రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు మడకశిర శాసనసభ్యులు టిటిడి బోర్డు మెంబర్ ఎమ్మెల్యే రాజు,మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో ప్రతి ఇంటికి వెళ్లి పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు.వ ృద్ధులు వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు ఇలా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇంటి వద్దకే పెన్షన్ అందించాలని ప్రభుత్వం ఆదేశాల మేరకు టిడిపి నాయకులు సచివాలయ సిబ్బందితో కలిసి వెళ్ళి ఉదయం 7 గంటల నుంచి పెన్షన్ లబ్ధిదారులకు పెన్షన్ల పంపిణీ చేసారు.


లబ్ధిదారులకు పెన్షన్ పంపిణీ చేస్తున్న రాష్ట్ర వక్కలిగా కన్వీనర్ వివిఎం పాండురంగప్ప పెన్షన్లు పంపిణీ చేస్తున్న మండల పార్టీ కన్వీనర్ జీకే ఈరన్న ఏపీఐఐసీ డైరెక్టర్ రామకృష్ణ


పెన్షన్లు పంపిణీ చేస్తున్న మండల బీసీ సెల్ అధ్యక్షులు నాగరాజు


పెన్షన్లు పంపిణీ చేస్తున్న గొట్టుగురికి నాయకులు. పెన్షన్ పంపిణీ చేస్తున్న వైస్ సర్పంచ్ ఎల్కేపల్లి రాజు . పెన్షన్లు పంపిణీ చేస్తున్న చెరువు సంఘం ప్రెసిడెంట్ బ్యాటప్ప, టి ఎన్ టి యు సి జిల్లా ఉపాధ్యక్షులు మూర్తి, ఆసుపత్రి కమిటీ సభ్యులు కాంతరాజు



# నువ్వు నాకు నచ్చావ్.. నేడు రీ రిలీజ్

'కొన్ని సినిమాలు డబ్బులు... మరికొన్ని సినిమాలు పేరునీ తీసుకొస్తాయి. గౌరవం మాత్రం చాలా కొన్ని సినిమాలే తీసుకొస్తాయి. 'నువ్వు నాకు నచ్చావ్' అలాంటి ఓ ప్రత్యేకమైన గౌరవాన్ని తీసుకొచ్చిన సినిమా అన్నారు ప్రముఖ దర్శకుడు త్రివిక్రమ్. ఆయన రచయితగా, విజయ్ భాస్కర్.కె దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రమిది. వెంకటేశ్, ఆర్తి అగర్వాల్ జంటగా నటించారు. స్రవంతి రవికిశోర్ నిర్మాత. ఈ చిత్రం జనవరి 1న రీరిలీజ్‌గా మరోసారి ప్రేక్షకల ముందుకొస్తోంది. ఈ నేపథ్యంలోనే చిత్రబృందం మంగళవారం హైదరాబాద్‌లో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా నిర్మాత స్రవంతి రవికిశోర్ మాట్లాడుతూ ఈ సినిమా విడుదలై పాతికేళ్లయింది. ఇప్పటికీ 'నువ్వు నాకు నచ్చావ్' నిర్మాత అంటే నన్ను చూసే విధానం వేరుగా ఉంటుంది. ఈ సినిమా రూపొందడానికీ, ఇంత బాగా రావడానికి ప్రధాన కారణం వెంకటేశ్. నటుడిగా ఎంతో అద్భుతంగా చేశారు. ఇతర నటులు, దర్శకుడు విజయ్‌భాస్కర్, రచయిత త్రివిక్రమ్, సంగీత దర్శకుడు కోటి... ప్రతి ఒక్కరి అత్యుత్తమ పనితీరు ఇందులో కనిపిస్తుంది. అందుకే ఈ సినిమా ఇప్పటికీ అలా నిలిచిపోయింది. ఇప్పటిలా అప్పుడు ఆస్ట్రేలియా, ఇంగ్లండ్ ఇతరత్రా దేశాల్లో విడుదల చేయలేదు. ఇప్పుడు మాత్రం అన్ని ప్రాంతాల్లోని ప్రేక్షకులూ చూసి ఆస్వాదించేలా భారీస్థాయిలో విడుదలకు సిద్ధం చేశాం' అన్నారు.త్రివిక్రమ్ మాట్లాడుతూ ఈ సినిమా క్రెడిట్ అంతా కథానాయకుడు వెంకటేశ్‌కే దక్కుతుంది. కథ చెప్పిన వెంటనే ఆయన చేస్తానని ముందుకొచ్చారు. అందరి జీవితాల్లో భాగమైన ఓ సినిమా ఇది. కుటుంబ ప్రేక్షకులంతా కలిసి ఓటీటీ, టీవీ మాధ్యమాల్లో చూశారు. సామూహిక అనుభవం కోసం అందరూ కలిసి మరోసారి థియేటర్లలో చూస్తారు' అన్నారు.




# హారర్ ఫాంటసీ కామెడీ సినిమా రాలేదు




రాజాసాబ్ మొదటి సినిమా అన్న మారుతి ఇప్పటివరకూ ఇండియన్ స్క్రీన్ మీద హారర్ ఫాంటసీ కామెడీ సినిమా రాలేదని రాజాసాబ్ డైరెక్టర్ మారుతి అన్నారు. రాజాసాబ్ మొదటి చిత్రం అవుతుంది. కథ రాయడానికి సంవత్సరం పట్టింది. ఏడాదిన్నర పాటు మేకింగ్.. పోస్ట్‌ప్రొడక్షన్‌కు కూడా 7 నెలలు పట్టింది. మొత్తం సినిమా నాలుగు గంటలకు పైగా వచ్చిందని మారుతి తెలిపారు. ది రాజాసాబ్' కథను చెప్పడానికి ప్రభాస్ దగ్గరకు వెళ్లినప్పుడు ఆయన 'ఆదిపురుష్' సెట్‌లో రాముడి గెటప్‌లో ఉన్నారు. వినోదాత్మక కథ ఉంటే చెప్పమన్నారు. హారర్ కామెడీ కథ ఉందని చెప్పా. ఆయన వెంటనే ఓకే అన్నారు. ఆయన ఓకే చెప్పిన తర్వాత నేను స్టోరీలో మార్పులు చేసి ఫాంటసీ ఎలిమెంట్స్ యాడ్ చేశానన్నారు. ఇటీవల జరిగిన 'ది రాజాసాబ్' ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో దర్శకుడు మారుతి భావోద్వేగానికి గురైన విషయం తెలిసిందే. ప్రభాస్ గురించి చెబుతూ.. 'మీరు ఎదురుగా ఉంటే నా వల్ల కాదు..' అంటూ ఆయన భావోద్వేగంతో కన్నీరు పెట్టుకున్నారు. వెంటనే ప్రభాస్ వేదిక పైకి వచ్చి మారుతిని ఓదార్చారు. ఈ వీడియో సామాజిక మాధ్యమాల వేదికగా వైరలైంది. తాజాగా మారుతి ఓ ఇంటర్వ్యూలో దాని గురించి మాట్లాడారు. నేను ఆ సమయంలో ప్రభాస్ వేదిక పైకి వస్తారని అనుకోలేదు. నేను ఎమోషనల్ కాగానే ఆయన స్టేజ్ పైకి వచ్చి వెనకనుంచి హగ్ చేసుకున్నారు. వెంటనే 'సారీ డార్లింగ్' అని చెప్పా. 'ఫర్వాలేదు. ఈ కన్నీరు హృదయంలో నుంచి వచ్చేవి. నువ్వు ఎమోషనల్ అవుతావని ముందే ఊహించాను. నేను స్టేజ్ పైకి ఆలస్యంగా వచ్చాను. ముందే రావాల్సింది' అని ప్రభాస్ అన్నారు. ఎంత కంట్రోల్ చేసుకున్నా ఎమోషన్ ఆగలేదని మారుతి తెలిపారు.

# టాక్సిస్ మూవీలో గంగగా నయనతార

యశ్ హీరోగా మలయాళ దర్శకురాలు గీతూమోహన్ దాస్ 'టాక్సిక్' చిత్రాన్ని తెరకెక్కిస్తున్న సంగతి తెలిసిందే. 'ఏ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్ అప్స్' అనేది ట్యాగ్ లైన్. ప్రస్తుతం దీని షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. తాజాగా ఈ సినిమాలో నయనతార లుక్‌ను టీమ్ రిలీజ్ చేసింది. ఇందులో ఆమె గంగ అనే పాత్రలో కనిపించనున్నారు. ఈ విషయాన్ని తెలుపుతూ ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను పంచుకున్నారు. మోడ్రన్ డ్రెస్‌లో గన్ పట్టుకొని పవర్‌ఫుల్ లుక్స్‌తో నయన్ కనిపించారు. ఈ చిత్రంలో ముగ్గురు హీరోయిన్‌లు ఉన్నట్లు మొదటినుంచి వార్తలు వస్తున్నాయి. వాటిని నిజం చేస్తూ చిత్రబృందం ముగ్గురు హీరోయిన్ల లుక్‌లను వరుసగా విడుదల చేసింది. కియారా ఆడ్వాణీ నదియా పాత్రలో కనిపించనుండగా హ్యూమా ఖురేషీ ఎలిజబెత్ పాత్రలో అలరించనున్నారు. చిన్నారుల కోసం ఎన్నో కథలు తెరకెక్కాయని, ఇది పెద్దలకు సందేశమిచ్చే చిత్రమని యశ్ ఓ ఇంటర్వ్యూలో తెలిపారు. ఆయన 19వ చిత్రంగా 'టాక్సిక్' తెరకెక్కుతోంది. వచ్చే ఏడాది మార్చి 19న ప్రేక్షకుల ముందుకురానుంది. 'కేజీయఫ్' తర్వాత యశ్ నటిస్తున్న సినిమా కావడంతో దీనిపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి.



Publisher and Owned by S.BABAJAN, Main Road, Nallamada, ANANTHAPUR, Andhrapradesh-515501. Printed At SUNDAY PRINTING PRESS, SVN Coliny, Gunturu... EDITOR- B.SHANKAR PRASAAD, PRGI No- APTEL/25/A2739 ..Cell No - 99634 96956, 73827 12780.